**పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేశాల గోడపత్రికల ఆవిష్కరణ**


3లో


# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


**ఆర్‌జికెలో మహనుబావులకు జ్ఞాన మాలలు**


3లో


Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 57 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 23 ఫిబ్రవరి 2026


# ఛాంపియన్ భారత్




మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టి20 టోర్నమెంట్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఆదివారం బ్యాంకాక్‌లో జరిగిన ఫైనల్లో ఇండియాఎ టీమ్ 46 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ఎ టీమ్‌ను చిత్తు చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 134 పరుగులు సాధించింది. ఒక దశలో 44 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో చిక్కుకున్న టీమండియాను తేజాల్ హసబ్‌నీస్ ఆదుకుంది. బంగ్లా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న తేజాల్ 34 బంతుల్లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లతో 51 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. మిగతా వారిలో ఓపెనర్ వృందా దినేశ్ (19), కెప్టెన్ రాధా యాదవ్ (36) మాత్రమే రెండంకెల స్కోరును అందుకున్నారు. ప్రత్యర్థి జట్టు బౌలర్లలో కెప్టెన్ ఫాతిమా ఖాతున్ 4 వికెట్లను పడగొట్టింది. తర్వాత లక్షఛేదనకు దిగిన బంగ్లాదేశ్ టీమ్ 19.1 ఓవర్లలో 88 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లు అద్భుత బౌలింగ్‌తో స్వల్ప లక్ష్యాన్ని సయితం నిలబెట్టుకుని భారత్‌కు ట్రోఫీ సాధించి పెట్టారు. ప్రేమ రావత్ 4 ఓవర్లలో 12 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లను తీసింది. సోనియా, తనుజాకు రెండేసి వికెట్లు దక్కాయి. బంగ్లా బ్యాటర్లలో షమీమా సుల్తానా (20), సఫ్రీన్ సుల్తానా (18), కెప్టెన్ ఫాతిమా (14), సాదియా అక్తర్ (10) మాత్రమే కాస్త రాణించారు. ఇతర బ్యాటర్లు విఫలం కావడంతో బంగ్లాదేశ్‌కు ఓటమి తప్పలేదు.

# మీరట్ మెట్రో.. దేశంలోనే వేగవంతం




## - నమో భారత్ ఆర్‌ఆర్‌టీఎస్ ప్రారంభించిన ప్రధాని మోదీ

**ఉత్తరప్రదేశ్,ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్) :** దేశంలోనే తొలిసారిగా రూపొందిన నమో భారత్ రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్‌ఆర్‌టీఎస్)ను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఇది అందుబాటులోకి వచ్చింది. ఈ కారిడార్ మొత్తం పొడవు 82 కిలోమీటర్లు. అంటే 82 కి.మీ. దూరాన్ని 45 నిమిషాల్లో చేరుకోవచ్చు. ఇది దేశ రాజధాని ఢిల్లీని, సమీపంలోని ఇతర ప్రధాన నగరాలను కలుపుతుంది. ఈ రైలు మార్గం ద్వారా ఘజియాబాద్, సహీబాబాద్, మోదీనగర్, మీరట్‌ను అత్యంత వేగంగా చేరుకోవచ్చు.దీని ద్వారా ఆయా మార్గాల్లో కాలుష్య రహిత, ట్రాఫిక్ రహిత రవాణా సౌకర్యం కలగనుంది. ఢిల్లీ–మీరట్‌లోని ఈ రైలు మార్గం నిర్మాణానికి రూ.30,274 కోట్లు ఖర్చైంది. ఇది దేశంలోని తొలి ఆర్‌ఆర్‌టీఎస్ మార్గం. ఈ రైలు మార్గంలో 180 కిలోమీటర్ల వేగంతో రైలు మిగతా2లో...

# చంద్రబాబుకు మేమెందుకు సహకరిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



**ములుగు ,ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్) :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకు తాము సహరిస్తున్నామని బీఆర్ఎస్ నేతలు చౌకబారు విమర్శలు చేయొద్దని హితవు పలికారు. అక్కడ సెటిల్ అయిన వారికి తామెందుకు సహకరిస్తామని ప్రశ్నించారు. ఇవాళ(ఆదివారం) ములుగు జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. తుపాకులగూడెం దేవాదుల ప్రాజెక్టుని సందర్శించారు. దేవాదుల పనుల పురోగతిపై అధికారులతో సీఎం రేవంత్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పక్క రాష్ట్రాల వారితో చర్చించి తెలంగాణ నీటి హక్కులు కాపాడుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు విలువైన సూచనలిస్తే స్వీకరిస్తామని చెప్పుకొచ్చారు. మిగతా2లో...



# మావోయిస్టు పార్టీ అగ్రనేత దేవ్‌జీ సరెండర్

**హైదరాబాద్ ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్) :** మావోయిస్టు పార్టీ అగ్రనేత దేవ్ జీ లొంగిపోయారు. ఆదివారం తెలంగాణ ఎస్ఐబీ ముందు దేవ్‌జీతో పాటు 16 మంది మావోయిస్టులు లొంగిపోయారు. అదే విధంగా కేంద్ర కమిటీ సభ్యుడు

మిగతా2లో...


# రేవంత్ రెడ్డి తెలంగాణను ఎఐసిసికి ఎటిఎంలా మార్చారు: కెటిఆర్



**హైదరాబాద్ ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్) :** సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను ఎఐసిసికి ఎటిఎంలా మార్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఎటిఎంలా మారిందని తాము గతంలో అనేకమార్లు హెచ్చరించిన విషయాన్ని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా నిస్సిగ్గుగా ఒప్పుకున్నారని ఎక్స్ వేదికగా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్టానానికి ధారపోస్తూ, తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. రైతన్నలకు, మహిళలకు, యువతకు, ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన 420 హామీల అమలు విషయానికి వస్తే ప్రభుత్వం వద్ద రూపాయి నిధులు లేవని సాకులు చెబుతున్నారని విమర్శించారు. అభివృద్ధికి నిధులు లేవంటున్న సర్కారు, కేవలం రెండేళ్ల కాలంలోనే మూడు లక్షల కోట్ల రూపాయల భారీ అప్పులు తెచ్చిందని అన్నారు.

# తపాలాశాఖ సేవలను మరువలేం: సీఎం చంద్రబాబు

**- టెక్నాలజీ ఎంత వచ్చినా.. ఏఐ వినియోగం పెరిగినా.. గ్రామీణ డాక్ సేవల ప్రయోజనాలు అత్యంత కీలకం**




**గుంటూరు,22 (పీసీడబ్ల్యూ న్యూస్) :** గ్రామీణ డాక్ సేవక్‌కు 150 సంవత్సరాల చరిత్ర ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ ఎంత వచ్చినా.. ఏఐ వినియోగం పెరిగినా.. గ్రామీణ డాక్ సేవల ప్రయోజనాలు అత్యంత కీలకమని తెలిపారు. ఒకప్పుడు తపాలాశాఖ ద్వారానే ఆర్థిక లావాదేవీలు, దరఖాస్తులు తదితర కార్యకలాపాలు జరిగేవని పేర్కొన్నారు. ఇవాళ(ఆదివారం) సత్యసాయి ఆధ్యాత్మిక సిటీలో 'గ్రామీణ డాక్ సేవక్' సమ్మేళనం జరిగింది.

మిగతా2లో...

# ఇరాన్‌పై దాడులకు సిద్ధమవుతున్న అమెరికా..

**- మిడిల్ ఈస్ట్ వైపు యుద్ధ విమానాలు..**



**అమెరికా,ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** అమెరికా, ఇరాన్‌ల మధ్య గత కొంత కాలం నుంచి యుద్ధ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. ఇరాన్‌పై అమెరికా యుద్ధం చేయబోతోందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. రెండు దేశాల మధ్య గొడవలకు చెక్ పెట్టడానికి న్యూక్లియర్ డీల్‌ను తెరపైకి తెచ్చినా లాభం లేకుండా పోయింది. రెండు దేశాల మధ్య అణు ఒప్పందం కోసం జరిగిన చర్చలు విఫలమైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌పై యుద్ధం చేయడానికి అమెరికా సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో అమెరికా యుద్ధానికి అన్ని రకాలుగా సిద్ధం అవుతున్నట్లు మిగతా2లో...

# జమ్మూ-కాశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్...

**- ఇద్దరు ఉగ్రవాదులు హతం**




**హైదరాబాద్ ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్) :** జమ్మూ-కాశ్మీర్‌లోని కిష్ట్వార్ జిల్లాలో ఆదివారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. తీవ్రవాదుల నుంచి రెండు ఏకే-47 రైఫిళ్లను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. జమ్మూ-కాశ్మీర్‌లోని కిష్ట్వార్ జిల్లా ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ నుంచి సమాచారం అందింది. దీంతో 'ఆపరేషన్ ట్రాష్-ఐ' పేరుతో భారత భద్రతా బలగాలు వేట మొదలుపెట్టాయి.దీనిలో భాగంగా ఇక్కడి చాత్రూ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదుల కోసం జమ్మూ-కాశ్మీర్ పోలీసులు, సీఆర్పీఎఫ్, ఐబీ దళాలు కలిసి సంయుక్తంగా మిగతా2లో...



# కామారెడ్డిలో అగ్నికి ఆజ్యం పోసింది కాంగ్రెస్సే: బండి

**హైదరాబాద్ ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణలో రౌడీ రాజ్యం నడుస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ప్రశ్నిస్తే కాంగ్రెస్ నేతలు దాడులు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ లో ఎమర్జెన్సీ రోజులు ప్రారంభమయ్యాయని, ఎమ్ఐఎమ్, కాంగ్రెస్ కలిసి అరచకాలు సృష్టిస్తున్నాయని విమర్శించారు. ఎమ్ఎల్ ఎ వెంకటరమణా రెడ్డి ఇంటిపై దాడి చేయడం అమానుషం అని.. ఆత్మ రక్షణకు అడ్డుకుంటే దాడి చేశారని చెప్పడం సిగ్గుచేటు అని బండి సంజయ్ మండిపడ్డారు. ఎమ్ఐఎమ్ ను కాపాడడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, కామారెడ్డిలో అగ్నికి ఆజ్యం పోసింది కాంగ్రెస్సే అని ధ్వజమెత్తారు.

# నేడు వడగండ్ల వానలు : వాతావరణ శాఖ



**హైదరాబాద్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్) :** బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా బలపడి పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ దక్షిణ రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ అల్పపీడన ప్రభావంతో ఆదివారం మ ధ్యాహ్నం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో భారీ వర్షం కురిసింది. వికారాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షం పడింది.సోమవారం హనుమకొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్నసిరిసిల్ల జిల్లాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నది. హైదరాబాద్‌లో మిగతా2లో...

# చంద్రబాబుకు మేమెందుకు సహకరిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఓటేయకపోవడం ప్రజలదే తప్పు అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. గోదావరి నది జలాలపై అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చిద్దామన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేద్దామంటే నిధుల కొరత వచ్చిందని ప్రస్తావించారు. రాబోయే రెండేళ్లలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు. కాళేశ్వరం మహా అద్భుతం అన్నారు. త్వరలోనే అన్ని నిధులనూ విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు 2001లో రూ.6వేల అంచనాతో మొదలై.. రూ.18,500 కోట్లకు అంచనాలు పెరిగాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం మహా అద్భుతం అన్నారని.. తాము వచ్చినప్పటి నుంచి ఒక్క చుక్క ఎత్తిపోయలేదని చెప్పుకొచ్చారు. అయినా దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి జరిగిందని అన్నారు. ప్రాజెక్టులు, నీళ్లపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని తెలిపారు. బీఆర్ఎస్ నేతలంతా జ్ఞానవంతులమని తాము చెప్పడం లేదని.. మీరు సూచనలు చేస్తే తీసుకుంటామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును వదిలేయకుండా ఉపయోగంలోకి తెస్తామని స్పష్టం చేశారు. ఒక్క కాళేశ్వరం పైనే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే తమపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. **కృష్ణా జలాలపై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చాం..** గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కృష్ణా జలాల తరలింపు అంశంపై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చామని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు నీళు ,, నిధులు బాగానే ఉన్నాయని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే.. వివాదాలే ఉండేవి కావని చెప్పుకొచ్చారు. 960 టీఎంసీలకు సరిపడా ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే సమస్యే ఉండేది కాదని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తిచేసి తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని స్పష్టం చేశారు. రూ.6 వేల కోట్ల అంచనాతో ప్రారంభించిన దేవాదుల.. ఇవాళ రూ.18 వేల కోట్ల వ్యయానికి చేరిందన్నారు. ప్రాజెక్టుల కోసం భూసేకరణకు నిధుల కొరత ఉందన్నారు. భూ సేకరణ కోసం నిధులు వెతుక్కునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రెండు, మూడేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసేలా కృషి చేస్తామని అన్నారు. భూసేకరణ కోసం రూ.600 కోట్లు మంజూరు చేస్తాం.. జూన్ 2వ తేదీ లోపల భూసేకరణ కోసం రూ.600 కోట్లు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బడ్జెట్‌లో పై అన్ని అంచనాలనూ ప్రభుత్వం ముందు ఉంచి ఆమోదం తీసుకోవాలని తెలిపారు. మార్చిలో మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి అన్ని అంచనాలకు ఆమోదిస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు, అధికారులతో దేవాదులపై కమిటీ హాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. అన్ని ప్రాజెక్టుల భూ సేకరణ కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తామని వివరించారు. రామప్ప చెరువు నుంచి జంపన్న వాగుకు నీరు అందించే ప్రణాళికపై నివేదిక ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పరిహారం గ్రీన్ ఛానల్‌లో నిధులు మంజూరు చేస్తామని.. భూ సేకరణ జాప్యం వల్ల ప్రాజెక్టుల పనులు ఆగడానికి వీలు లేదని పేర్కొన్నారు.

# తపాలాశాఖ సేవలను మరువలేం: సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో పోస్టల్ సదస్సు జరిగింది. **మాధవరావు సింధియాతో ప్రత్యేక అనుబంధం..** త్తమ గ్రామీణ డాక్ సేవక్‌లకు అతిథులు అవార్డుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. తమ చిన్నప్పుడు అన్నింటికీ పోస్ట్‌మ్యాన్‌పైనే ఆధారపడే వాళ్లమని చెప్పుకొచ్చారు. తాము చదువుకునేటప్పుడు తపాలాశాఖ అందించిన సేవలు మరిచిపోలేమని అన్నారు. దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో గ్వాలియర్ రాజమాతతో కలిసి పనిచేశామని ప్రస్తావించారు. మాధవరావు సింధియాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. టెక్నాలజీని ప్రమోట్ చేస్తా.. గాజువాకలో ఒక ప్రాంతానికి సింధియా పేరు ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆనాడు వేసిన పునాది వల్లే హైదరాబాద్ గొప్ప నగరంగా మారిందని ఉద్ఘాటించారు. తానెప్పుడూ టెక్నాలజీని ప్రమోట్ చేస్తానని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయ రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చేందుకు ఎంతో కృషి చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. **తపాలా వ్యవస్థపై ఇంకా విశ్వాసం ఉంది: జ్యోతిరాదిత్య** తపాలా వ్యవస్థపై గ్రామ ప్రజలకు ఇంకా విశ్వాసం ఉందని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య తెలిపారు. గ్రామపెద్ద, డాక్ సేవక్‌ను గ్రామీణులు ఎప్పటికీ మరిచిపోలేరని అన్నారు.

ఎంపీ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో గ్రామీణ డాక్ సేవక్ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. గ్రామీణ డాక్ సేవక్‌లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామీణ డాక్ సేవక్‌ల సేవలు మరిచిపోలేమని జ్యోతిరాదిత్య పేర్కొన్నారు. ఎంత కష్టపడితే అంత సంపాదించుకునే అవకాశం జీడీఎస్‌లో ఉందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. మార్పును అందిపుచ్చుకోలేని ఏ సంస్థ మనుగడ సాధించలేదని చెప్పుకొచ్చారు. పార్సిల్, ఈ కామర్స్ విభాగంలో తపాలాశాఖ పోటీపడాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# క్యాతన్‌పల్లిలో ఆగని పోలీసు ఆగడాలు

- బాల్క సుమన్ ఇంట్లోకి చొరబడిన ఎస్సై, కానిస్టేబుళ్లు
- సిబ్బందితో తాళం తీయించి ఇల్లంతా సోదాలు
- బాల్క కార్యాలయ సిబ్బంది ఫోన్లు లాక్కెళ్లిన వైనం
- ఏ-11 దినేశ్‌ను అరెస్టు చేసి తీసుకెళ్లిన పోలీసులు

**మంచిర్యాల,ఫిబ్రవరి 22(పీసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో పోలీసుల ఆగడాలు కొనసాగుతు న్నాయి. బాల్క సుమన్‌ను అరెస్టు చేసినా అధికార పార్టీకి కడుపు మంట చల్లారడంలేదు. జైలులో ఉన్న బాల్క సుమన్‌ను వేధింపులకు గురిచేస్తూనే.. ఆయన అనుచరులు, బీఆర్ఎస్ నాయకులపై కత్తిగట్టి కేసులు నమోదు చేయిస్తున్నది. సుమన్ కేసు విచారణ అధికారి రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్, కానిస్టేబుల్ జంగుతోపాటు మరో ఇద్దరు కానిస్టేబుళ్లు ఆదివారం రాత్రి క్యాతన్‌పల్లిలోని బాల్క సుమన్ ఇంటికి వచ్చారు. సుమన్ కార్యాలయ సిబ్బందితో ఇంటి తాళాలు ఓపెన్ చేయించారు. ఇల్లంతా తిరుగుతూ బాత్‌రూమ్‌లు, కప్‌బోర్డులు కూడా వదలకుండా తనిఖీచేశారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ రేవెల్లి ఓదెలు, సుమన్ కార్యాలయంలో పని చేసే శ్రీను ఫోన్లను లాక్కున్నారు. రాళ్లదాడి కేసులో ఏ-11గా ఉన్న దినేశ్ కేసు నమోదయ్యాక అప్‌స్కాండ్‌లో ఉన్నారు. దినేశ్‌పై నిఘా పెట్టిన పోలీసులు గద్దెరాగడికి వచ్చాడని తెలుసుకొని, బాల్క సుమన్ ఇంటికి వచ్చే దాకా ఎదురుచూశారు.



అతను ఇంట్లోకి ప్రవేశించాక అరెస్టు చేశారు. ఎలాగైనా సుమన్‌ను పోలీస్ కస్టడీలోకి తీసుకునేందుకే ఇలా చేశారంటూ బీఆర్ఎస్ నాయకులు మండిపడుతు న్నారు. దీనిపై రామకృష్ణాపూర్ పోలీసులను వివరణ కోరగా.. నిందితులు బాల్క సుమన్ ఇంట్లో దాక్కున్నారని సమాచారం రావడంతో వెళ్లి రైడ్ చేశామని చెప్పారు. కేసులో ఏ-11గా ఉన్న దినేశ్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. సుమన్ ఇంట్లో ఉన్న సిబ్బంది ఫోన్లు స్టేషన్‌కు తీసుకువచ్చిన మాట వాస్తవమేనని, వాళ్లకు దీనితో సంబంధం లేదని తెలిశాక ఫోన్లు తిరిగి ఇచ్చేశామని తెలిపారు.



# సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు

**అమరావతి,ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్) :** సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్‌ను ఏపీ ప్రభుత్వం పొడిగించింది. ఆలిండియా సర్వీసెస్ రూల్స్ 1969 లోని రూల్ 3(3) ప్రకారం, ఆయనపై ఉన్న అభియోగాలు తీవ్రమైనవి కావడంతో సర్వీసులో కొనసాగించడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలోనే ఆయన సస్పెన్షన్‌ను పొడిగించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. క్రిమినల్ కేసు పూర్తి లేదా పదవీ విరమణలో ఏది ముందైతే అప్పటి వరకు ఈ సస్పెన్షన్ కొనసాగనుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. సునీల్ కుమార్ ఏపీ కేడర్‌కు చెందిన 1993వ బ్యాచ్ ఐపీఎస్ అధికారి. వైసీపీ హయాంలో సీఐడీ చీఫ్‌గా పనిచేశారు. ఆ సమయంలో నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజుపై జరిగిన కస్టోడియల్ టార్చర్ ఆరోపణలతో రెండేళ్ల క్రితం గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ క్రైమ్ నంబర్ 187/2024 కేసు దర్యాప్తు దశలో ఉంది. ఈ కేసు ఆయన సర్వీస్ హోదాతో నేరుగా సంబంధం కలిగి ఉన్నందున, ఆయన్ను సర్వీసులోకి తీసుకుంటే సాక్ష్యాధారాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన్ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

# యువత వ్యవసాయరంగంపై ఆసక్తి చూపాలి : తుమ్మల

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్) :** యువత వ్యవసాయరంగంపై ఆసక్తి చూపాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో మూ డ్రోజుల పాటు నిర్వహించిన రైతుబడి అగ్రిషో ఆ దివారం విజయవంతంగా ముగిసింది. ఈ కా ర్యక్రమానికి ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్‌కుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న రైతుబడి యూట్యూబర్ జూలకంటి రాజేందర్‌రెడ్డి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. యువతకు వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు మరిన్ని యూట్యూబ్‌లు ముందుకు రావాలని ఆకాక్షించారు. సాగురంగంలో వచ్చిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పరికరాలు, యంత్రాలు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని రాజేందర్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 3 నుంచి 6 వరకు రామోజీ ఫిలిం సిటీ పరిసరాల్లో మరింత విస్తృస్థాయిలో ఈ అగ్రి షోను నిర్వహించనున్నట్టు వెల్లడించారు.




# మీరట్ మెట్రో.. దేశంలోనే వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణిస్తుంది. ఆర్ఆర్‌టీఎస్‌తోపాటు మీరట్ మెట్రో రైలును కూడా ప్రధాని ప్రారంభించారు. ఇది దక్షిణ మీరట్ నుంచి మోదీపురం మధ్య నడుస్తుంది. ఇది కూడా అత్యం వేగవంతమైన రైలు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. సౌత్ మీరట్ స్టేషన్ నుంచి మోదీపురం స్టేషన్ వరకు 23 కిలోమీటర్ల దూరాన్ని 30 నిమిషాల్లోపే చేరుకుంటుంది. ఈ రైలు సేవలు నేటి సాయంత్రం ఆరు గంటల నుంచి అందుబాటులోకి వస్తాయి. నమో భారత్, మీరట్ మెట్రో ఒకే స్టేషన్ సంబంధిత సేవల్ని వాడుకుంటాయి. మెట్రోను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. ఢిల్లీ–మీరట్ మెట్రో సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రతి 10 నిమిషాలకో ట్రైన్ నడుస్తుంది. ప్రస్తుతం మాత్రం ప్రతి 15 నిమిషాలకు ఒక ట్రైన్ నడుస్తుంది. ఇక.. నమో భారత్, మెట్రో రైలుతోపాటు రూ.12,390 కోట్ల విలువైన ప్రాజెక్టుల్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.

# మావోయిస్టు పార్టీ అగ్రనేత దేవ్‌జీ సరెండర్

(మొదటి పేజీ తరువాయి)

మల్లా రాజి రెడ్డి కూడా లొంగిపోవడం గమనార్హం. ఆదివారం జరిగిన లొంగుబుకు సంబంధించిన వివరాలను తెలంగాణ పోలీసులు అధికారిక ప్రకటన చేయనున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిష్టు అగ్రనేతలను ఎన్ కౌంటర్ పేరుతో అణచివేస్తోంది. అనేక మంది మావోయిష్టు అగ్రనాయకులు ఆపరేషన్ కగార్ లో అమరులైయ్యారు. మరికొంతమంది పోలీసుల ముందు లొంగిపోతున్నారు.

# ఇరాన్‌పై దాడులకు సిద్ధమవుతున్న అమెరికా..

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం. ఈ మేరకు ఫ్లైట్ రాడార్ ఓ వీడియోను విడుదల చేసింది. ఆ వీడియోలో అమెరికా నుంచి ఫైటర్ జెట్స్, రీఫ్యూయలింగ్ ట్యాంకర్స్, ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు మిడిల్ ఈస్ట్‌కు వెళ్లి వస్తున్నాయి. మిడిల్ ఈస్ట్‌లో పెద్ద సంఖ్యలో ఫైటర్ జెట్లు మోహరించబడ్డాయి. జర్మనీలోని స్పాంగ్‌డహ్లేమ్ ఎయిర్ బేస్.. ఇటలీలోని ఏవియానో ఎయిర్‌బేస్.. సౌత్ కరోలినాలోని మెక్ ఎంటైర్ జాయింట్ నేషనల్ గార్డ్ బేస్ నుంచి ఎఫ్–16 ఫైటింగ్ ఫాల్కన్స్ మిడిల్ ఈస్ట్ వైపు వెళ్లాయని ఎయిర్ అండ్ స్పేస్ ఫోర్స్ తెలిపింది. యూకేలోని ఆర్ఏఎఫ్ లేకెన్‌హీత్ నుంచి ఎఫ్ –15 ఈ స్ట్రైకర్ ఈగల్స్.. వర్జీనియాలోని జాయింట్ బేస్ లాంగ్లీ–యుస్టిస్ నుంచి ఎఫ్–22 రాప్టార్స్ కూడా మిడిల్ ఈస్ట్‌కు చేరుకున్నాయని వెల్లడించింది. ఎఫ్–22 రాఫ్టార్స్‌ను గతంలో ఇరాన్ న్యూక్లియర్ సైట్లపై దాడులు చేయడానికి అమెరికా ఉపయోగించింది. గత సంవత్సరం 'మిడ్ నైట్ హ్యామర్' ఆపరేషన్‌లోనూ అమెరికా వీటిని వాడింది. కాగా, ఇరాన్ న్యూక్లియర్ బాంబు తయారీ కోసం యురేనియాన్ని సమకూర్చుకోవడాన్ని వెంటనే ఆపేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేశారు. రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నప్పటికీ ఒప్పందం మాత్రం జరగటం లేదు. ఇలాంటి సమయంలో అమెరికా దాడులకు సిద్ధమైంది. ఇరాన్ భద్రతా స్థావరాలను లేదా నాయకులను టార్గెట్ చేసే అవకాశం ఉందని అమెరికా అధికారులు అంటున్నారు. తమపై దాడులు చేస్తే ప్రతి దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరిస్తోంది.

# జమ్మూ-కాశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్..

(మొదటి పేజీ తరువాయి)

ఆపరేషన్ ప్రారంభించాయి. మంచుతో నిండిన ఈ అటవీ ప్రాంతాన్ని బలగాలు చుట్టుముట్టాయి. పర్వత ప్రాంతంలోని ఒక మట్టి ఇంటిలో దాక్కున్న ఉగ్రవాదుల్ని ఉదయం 11 గంటల సమయంలో గుర్తించారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు.. మన బలగాలపై కాల్పులు జరిపారు. దీంతో మన బలగాలు ఎదురు కాల్పులు ప్రారంభించాయి. కొంతసేపటి తర్వాత కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉగ్రవాదుల స్థావరం నుంచి రెండు ఏకే–47 తుపాకులు, అలాగే కొంత యుద్ధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో ఇంకా సోదాలు కొనసాగుతున్నాయి. ఇక.. చాత్రూ ప్రాంతంలో ఇటీవల ఉగ్రవాదుల కార్యకలాపాలు ఎక్కువయ్యాయి. గత నెలలో ఆరుకుపైగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. లష్కరే తొయిబా దేశంలో దాడులకు కుట్ర పన్నిందన్న సమాచారం నేపథ్యంలో భారత భద్రతా దళాలు మరింత అప్రమత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేసి, తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# నేడు వడగండ్ల వానలు : వాతావరణ శాఖ

(మొదటి పేజీ తరువాయి)

ఆకాశం మేఘావృత్తమై ఉంటుందని, ఉదయం, రాత్రి వే ళలలో పొగ మంచు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ఠంగా 35డిగ్రీలు, కనిష్ఠంగా 20 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని పేర్కొన్నది. వచ్చే 24గంటల్లో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వడగండ్ల వానలు కురిసే అవకాశం ఉన్నదని, రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# మూసీ సుందరీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక్క పాలసీ లేదు: హరీష్ రావు



**హైదరాబాద్ ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్) :** భూములను కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకుంటోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ కు రియల్ ఎస్టేట్ వ్యాపారమే తెలుసు అని అన్నారు. మూసీ నది రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు బాధితుల కుటుంబాలతో హరీష్ రావు సమావేశమయ్యారు. ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాల సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ హిల్ట్ పాలసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని విమర్శించారు. హైదరాబాద్ లో ఒక్క ఇళ్లు కట్టినరా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూసీలోకి మురుగు నీరు రాకుండా రూ.3,800 కోట్లతో 38 ఎస్ టిపిలు నిర్మించామని, కాళేశ్వరం ప్రాజెక్టు నుండి గోదావరి నీళ్లను మూసీలో కలిపేందుకు ప్రణాళికలు తయారు చేసామని హరీష్ రావు పేర్కొన్నారు. మీరు దాన్ని కొనసాగించకుండా, మూసీ అభివృద్ధి పేరిట ఇండ్లు కూల్చడం దేనికి? అని ప్రశ్నించారు. నువ్వు కట్టే బాపూ ఘాట్‌ను ఆరాధించే వాళ్ళు ఉండాలి తప్పా.. బాపూ ఘాట్ నిర్మాణం పేరిట బాధితులు ఉండకూడదని సూచించారు.

# పీసీడబ్ల్యూ కథనానికి స్పందన

**• మొక్కలకు నీరు పట్టించిన అధికారులు**

**నడికూడ, ఫిబ్రవరి 22 (పీసీడబ్ల్యూ న్యూస్) :** పరకాలహుజురాబాద్ ప్రధాన రహదారిలో నడికూడ మండల పరిధిలో ఇటీవల నాటిన మొక్కలు నీరు అందక ఎండిపోతున్నాయన్న అంశంపై "నీరు లేక ఎండిపోతున్న మొక్కలు" శీర్షికతో పీసీడబ్ల్యూ న్యూస్‌లో ప్రచురితమైన కథనం స్థానిక అధికార యంత్రాంగాన్ని కదిలించింది. వార్త వెలువడిన వెంటనే సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టారు. మండల పరిధిలోని రహదారి పక్కన ఉన్న మొక్కలకు ప్రత్యేకంగా ట్యాంకర్‌ల ద్వారా నీరు పట్టించే ఏర్పాట్లు చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది, హరితహారం బాధ్యతల సిబ్బంది కలిసి ప్రతి మొక్కకు సమృద్ధిగా నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రతిరోజూ లేదా అవసరమైనప్పుడు నీరు అందించే విధంగా షెడ్యూల్ రూపొందించినట్లు



నీరు లేక ఎండిపోతున్న మొక్కలు...

నడికూడ, ఫిబ్రవరి 18(పిసిడబ్ల్యూ న్యూస్): ప్రభుత్వం హరితహారం కార్యక్రమం ద్వారా అటవీ శాతాన్ని పెంచి పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటిస్తే నాటిన మొక్కలకు నీరు పట్టి పెంచాల్సిన వారు నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నాటిన మొక్కలకు సరిగా నీరు పట్టక ఎండిపోతున్న దృశ్యం పరకాల నుండి హుజురాబాద్ కు వెళ్లే రహదారిలో పరకాల పురపాలక పరిధి నుండి నడికూడ మండలం నర్సక్కపల్లి పరిధి వరకు కనిపిస్తున్నాయి. నాటిన మొక్కల్లో కొన్ని బతికి ఉన్నా నీరు పట్టకపోతే అవి కూడా ఎండిపోయే అవకాశం ఉందని ప్రయాణికుల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత పాలకులు, అధికారులు పట్టించుకొని నాటిన మొక్కలకు నీరు పట్టి అవి ఎదిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు

epaper.pcwnews.in - Date: 19 Feb 2026 - Page 3
PCW News Broadcasting Pvt Ltd

అధికారులు తెలిపారు. ఇప్పటికే ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. రహదారి పక్కన నాటిన మొక్కలు భవిష్యత్తులో నీడనిచ్చే వృక్షాలుగా ఎదగాలంటే సంరక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజలు కూడా మొక్కలను కాపాడడంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న పీసీడబ్ల్యూ న్యూస్ కథనానికి స్థానికులు అభినందనలు తెలిపారు. సమయానుకూలంగా స్పందించిన అధికార యంత్రాంగంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది







**• 1,2 వార్డులలో సమస్యల పరిశీలన**

**కల్లూరు, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలో కప్పల బంధం గ్రామము నందు ఒకటి వార్డు రెండు వార్డులను మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ సందర్శించారు. వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కరెంటు పోల్స్ వైర్ సిస్టం సరిగ్గా లేకపోవడం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకొని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్య పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని వారికి భరోసా కల్పించారు. పేదల వెంట ఎప్పుడూ కూడా మన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, మున్సిపాలిటీ డెవలప్మెంట్ కోసం అహర్నిశలు కష్టపడతానని అన్నారు. ప్రజలను నేరుగా కలుసుకొని వారి వద్ద నుండి ప్రతి సమస్యను సావధానంగా వారి మాటలు విన్నారు. అధికార పర్యటనలో భాగంగా అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి తెలుసుకొని పిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చే పౌష్టిక ఆహారం సక్రమంగా అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమస్యలు గురించి చెప్పడంతో వెంటనే అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. నిరుపేదలకు ఇచ్చిన ఇందిరమ్మ గృహాలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. సైడ్ డ్రైన్లు పరిశీలించి ఎప్పటికప్పుడు మురుగునీరు నిల్వ ఉండకుండా దోమల వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ చల్లడం దోమల మందు కొట్టడం తగిన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా గ్రామంలో



సమస్యలు తెలిసిన వెంటనే పరిష్కార దిశగా అడుగులు వేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటీశ్వరీ లను వార్డు కౌన్సిలర్లు శాలువులతో వారిని సత్కరించారు. ఒకటవ వార్డు కౌన్సిలర్ జిల్లెల్ల స్వాతి, రెండో వార్డ్ కౌన్సిలర్ బీరెల్లి మాధవరావు, యాస శ్రీకాంత్, జిల్లెల్ల కృష్ణారెడ్డి, జిల్లెల్ల భాస్కర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్‌జికెలో మహానుబావులకు జ్ఞాన మాలలు

**అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్, బాబు జగజీవన్‌లకు పూల మాలకు**

**ముఖ్య అతిధిలుగా**

**ఫౌండర్ అఫ్ కె జె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ డా. డిబి జ్యోతి, సోనియా రాయ్**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఫిబ్రవరి 22, (పిసిడబ్ల్యూ న్యూస్):** నవభారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ దేశంలోని అణగారిన వర్గాలకు అశాజ్యోతిగా నిలిచారని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో మనకు రావాల్సిన హక్కుల సాధన కోసం పోరాడి రాజ్యంగా ఫలాలను అందరికి అందేలా చూడటమే మనము అయనకిచ్చే ఘన నివాళి అని ఫౌండర్ అఫ్ కె జె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ & సోషల్ వర్కర్ డా. డిబి జ్యోతి అన్నారు. కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని ఆర్ జి కె కాలనీలోని ఆటో స్టాండ్ ప్రాంగణంలో మహనీయుల విగ్రహాలకు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతీ ఆదివారం అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమంలో భాగంగా ఈ ఆదివారం 4వ అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫౌండర్ అఫ్ కె.జె.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ & సోషల్ వర్కర్ డా.డిబి జ్యోతి పాల్గొనీ,మహనీయులు డా.బిఆర్ అంబేద్కర్, డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు జ్ఞానమాల సమర్పించి అనంతరం వారు మాట్లాడుతూ...నేడు మనం అనుభవిస్తున్న ఫలాలు అన్ని కూడా ఆయన రాసిన రాజ్యంగం నుండి అందించిన ఫలాలేనని అన్నారు. ఆకలి,అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం ఆయన అహో రాత్రులు పోరాడి మన కోసం హక్కులను సాధించి పెట్టారని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు అందరం కలిసి తీసుకువెళ్దామని అంబేద్కర్ గారిని ప్రపంచంలోనే మహోన్నతమైన వ్యక్తిగా పేర్కొంటున్నారని తెలిపారు. ఆయన ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్ళడమే మనం ఆయనకిచ్చే అసలైన నివాళి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్,అహ్మద్ ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్,అహ్మద్ గూడ ఆర్ జి కె,డబులు బెడ్ కాలనీ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు,మాజి కౌన్సిలర్ మంగళ పూరి వెంకటేష్,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గొల్లూరి రాజు,ప్రధాన కార్యదర్శి వుల్లి సురేష్ ముదిరాజ్,కీసర అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు పులిపాక తిరుపతి,





ఆర్ జి కె అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు ఈగరాజు, పాడుగుల రూప చంద్రమౌళి, ముదిరాజ్,యూనిస్ బాయ్,మదాసి రవి,మాల సంఘం ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబ,వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాధాకృష్ణ, అంబేద్కర్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నామడి రాజు,జి.రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ నరేష్,కన్నయ్య,కమిటీ సభ్యులు నాగరాజు,ఖదీర్, నరసింహ,విష్ణు,పాడుగుల చంద్రమౌళి స్వేరో అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో మల్లంపల్లి ములుగు కమ్మ సంఘం ఏర్పాటు సమావేశం....

**మల్లంపల్లి మండల ప్రతినిధి ఫిబ్రవరి 12 (పిసిడబ్ల్యు న్యూస్):** ములుగు పట్టణంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కమ్మ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మల్లంపల్లిములుగు కమ్మ సంఘం ఏర్పాటు సమావేశం ఘనంగా నిర్వహించబడింది. సమావేశానికి సుమారు 20 మంది ప్రముఖ సభ్యులు హాజరై సంఘం భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అనంతరం క్రింది వారిని ఏకగ్రీవంగా పదవీ బాధ్యతలకు ఎన్నుకున్నారు:శ్రీ బోగినేని వెంకలరావు గారు అధ్యక్షుడుశ్రీ కొంగరి శ్రీనివాసరావు గారు ప్రధాన కార్యదర్శిశ్రీ కొత్త గోపాలరావు గారు ఖజాంచిశ్రీ కొరిటాల వెంకటరావు గారు ఉపాధ్యక్షుడుశ్రీ సుకవాసి మోహన్



రమేష్ గారు సంయుక్త కార్యదర్శిశ్రీ గుడవల్లి శ్రీహరి గారు ముఖ్య సలహాదారునూతన కమిటీ కమ్మ సమాజ ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు యువత అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు కట్టుబడి పనిచేయాలని తీర్మానించింది. సమాజ సంక్షేమం మరియు అభ్యున్నతికి అవసరమైన కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపడతామని నాయకులు స్పష్టం చేశారు. సమావేశం విజయవంతంగా ముగియగా, హాజరైన సభ్యులకు సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేశాల గోడపత్రికల ఆవిష్కరణ





**పరకాల, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల 20262027 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల గోడపత్రికలు, కరపత్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భేతి సంతోష్ కుమార్ ఎమ్మెల్యేను కలిసి కళాశాల అభివృద్ధి, నూతన కోర్సుల ప్రారంభంపై వివరించారు. స్థానిక విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బీఎస్సీ, ఎంఎల్‌టీ, డైరీ సైన్స్ (హానర్స్), పౌల్ట్రీ, బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ వంటి కోర్సులకు భారీ డిమాండ్ ఉందని, వీటి ప్రారంభానికి అవసరమైన అనుమతులు, మౌలిక వసతుల కల్పనలో సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా కళాశాల నూతన భవన నిర్మాణానికి సంబంధించిన అవసరాలపై కూడా వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, ప్రభుత్వ స్థాయిలో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరకాల ప్రాంత విద్యార్థులు స్థానికంగానే ఉన్నత విద్యను అభ్యసించేలా కళాశాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు గణనీయంగా పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్. మల్లయ్య, డాక్టర్ అన్నెం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ తాటిపర్తి భీమ్‌రావ్, డాక్టర్ ఆడెపు రమేష్, డాక్టర్ జి. రామకృష్ణ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి: రామిడి వెంకట్ రెడ్డి

**• రాజకీయాల్లో పెను మార్పులు సంభవించడం ఖాయం**

**• మాతో కలిసి నడవడానికి చాలామంది ఎదురుచూస్తున్నారు**





**హైదరాబాద్ ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జాగృతి కవితక్క ఆధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మాణానికై ముందుకు నడవడానికి ఎంతోమంది వివిధ రాజకీయ పార్టీల నుంచి మాతో మాట్లాడుతున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో పెను మార్పులు సంభవించడం ఖాయమని యువత రాజకీయాల్లోకి రావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా హరి బోలి డివిజన్ తెలంగాణ జాగృతి యువ నాయకుడు రాకేష్ గైక్వాడ్ ఆధ్వర్యంలో రామిడి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వ కలిసి తాను చేపట్టిన పలు కార్యక్రమాలపై వివరించారు. ఈ సందర్భంగా డివిజన్లో పలు సమస్యల పై చర్చించారు. ఈ సందర్భంగా రాకేష్ గైక్వాడ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రేటర్ హైదరాబాద్ నుండి యువత కవితక్క ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని, కవితక్క చేస్తున్న ఉద్యమాలకు యువత ఆకర్షించులు అవుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలు ఎక్కడ నెరవేర్చకపోవడంతో హామీలపై కవితక్క చేస్తున్న పోరాటానికి ప్రజల నుంచి మద్దతు లభిస్తుందని, రాబోయే రోజుల్లో కవితక్క ఆధ్వర్యంలో యువత పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలోహర్ష ఆస్థాన,ఓంకార్ స్వామి,రాజ్ కుమార్, నరేంద్ర శ్రీవాస్తవ,గురు రాజ్, పాల్గొన్నారు.

# కళ్లకు వెలుగు... సేవలకు మరో మైలురాయి

**• విజయవంతంగా ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకొని ములుగు చేరుకున్న ప్రజలు • సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలుస్తున్న బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న**



**ములుగు, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాలో సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలుస్తున్న బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ విడత మెగా ఉచిత కంటి వైద్య శిబిరం మరోసారి సార్థకతను చాటుకుంది. శుక్రవారం నిర్వహించిన ఈ శిబిరం ద్వారా ఉచిత కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్‌కు తరలించిన ములుగు నియోజకవర్గ ప్రజలు ఆదివారం విజయవంతంగా ఆపరేషన్ చేయించుకొని సురక్షితంగా ములుగు చేరుకున్నారు. ఏళ్ల తరబడి కంటి సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ శిబిరం ఆశాకిరణంగా మారింది. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో అత్యాధునిక పద్ధతులతో ఆపరేషన్లు నిర్వహించడంతో లబ్ధిదారులు ఆరోగ్యంగా తిరిగి రావడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. "డబ్బుల్లేక ఆపరేషన్ వాయిదా వేసుకుంటూ వచ్చాం. ఇప్పుడు ఉచితంగా కంటి చూపు వచ్చింది. జంపన్న గారికి జీవితాంతం రుణపడి ఉంటాం" అంటూ లబ్ధిదారులు భావోద్వేగంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, "పదవులు ఉన్నా లేకున్నా ప్రజల సేవే నా లక్ష్యం. కంటిచూపు లేని వారి జీవితాల్లో వెలుగు నింపడం కంటే గొప్ప పుణ్యం లేదు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం" అని తెలిపారు. ములుగు నియోజకవర్గంలో ఇప్పటివరకు నిర్వహించిన 25 విడతల ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా వేలాది మందికి చూపు ప్రసాదించడం విశేషం. ప్రజాసేవే పరమోన్నత ధ్యేయంగా సాగుతున్న ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## గురుకులాల ప్రవేశ పరీక్ష ప్రశాంతం: కళాశాల ప్రిన్సిపల్ పి కనకదుర్గ




**కల్లూరు, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వ గురుకులాల్లో ఐదవ తరగతి లో ప్రవేశానికి ఆరు నుండి తొమ్మిదవ తరగతి వరకు మిగిలిన బ్యాక్లాగ్ సీట్ల భర్తీ కొరకై నిర్వహించిన కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రశాంతంగా ముగిసినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ పి. కనకదుర్గ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివారం జరిగిన ప్రవేశ పరీక్షలో మొత్తం 480 గాను బాలురు 258 మందికి 242 మంది పరీక్షకు హాజరైనట్లు , బాలికలు 222 మందికి 211 మంది పరీక్షకు హాజరైనట్లు తెలియజేశారు. జరిగిన ప్రవేశ పరీక్షకు 94.3 శాతం పరీక్ష రాసినట్లు తెలిపారు. 6 నుండి 9వ తరగతి వరకు జరిగిన కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ పి.కనకదుర్గ తెలియజేశారు.

## నేడు హనుమకొండ కరెంట్ ఆఫీస్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక



**హన్మకొండ,ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ ఎస్టి, ఎస్సి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తో పాటు కమిటీ మెంబర్స్ జన్ను ప్రవీణ్ కుస్రం నీలాదేవి రాంబాబు నాయక్ కొంకటి లక్ష్మీనారాయణ జిల్లా శంకర్ రేణిగుంట్ల ప్రవీణ్ తదితరులు హాజరవుతారని ఎస్సీ ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రౌతు రమేష్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్స్ చైర్మన్ కలిసి విద్యుత్ సంస్థలో జరుగుతున్న అవకతవకల గురించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి మరియు ఇతర సమస్యలను తెలుసు కునేందుకుగాను సీ ఎండి తో పాటు డైరెక్టర్లను సమావేశ పరిచి సమస్యలను పరిష్కరించేందుకు హాజరవు తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు కావున సమస్యలున్న ప్రతివారు సమస్యలు పరిష్కరించుకునేందుకు కమిషన్ ఎదుట హాజరు కావాలని ఆయన కోరారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

**కల్లూరు, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో సాంబయ్య బంజార ఫీడర్ పరిధిలోని సాంబయ్య బంజారా, రామకృష్ణాపురం, కొత్త నారాయణపురం, కోర్లగూడెం ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఏఈ మహేంద్ర బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంబయ్య బంజారా ఫీడర్‌లో లైన్ సమీపంలో ఉన్న చెట్ల తొలగింపు (ట్రీ కట్టింగ్) కార్యక్రమం నిర్వహించబడుచున్నది అని అన్నారు. సోమవారం ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని అన్నారు. కాబట్టి సంబంధిత ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

## NSR హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిన్నారి శ్రానివితను పరామర్శించిన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న

**హనుమకొండ/ములుగు జిల్లా:ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం ముద్దులగూడెం గ్రామానికి చెందిన నదునూరి భానుచందర్ గారి కుమార్తె శ్రానివిత (10 సంవత్సరాలు) ప్రమాదవశాత్తు జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో హనుమకొండలోని NSR హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న శనివారం స్వయంగా హాస్పిటల్‌కు వెళ్లి చిన్నారిని పరామర్శించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రానివిత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, చికిత్స చేస్తున్న వైద్యులతో మాట్లాడి ప్రస్తుతం అందిస్తున్న వైద్య సేవల వివరాలను సేకరించారు. చిన్నారి ఆరోగ్యం వేగంగా మెరుగుపడేలా అత్యుత్తమ వైద్యం అందించాలని, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని డాక్టర్లను కోరారు.ఈ సందర్భంగా చిన్నారి తండ్రి భానుచందర్ గారికి భూక్య జంపన్న మనోధైర్యం కల్పిస్తూ, "ఈ క్లిష్ట సమయంలో మీరు ధైర్యంగా ఉండాలి. శ్రానివిత త్వరగా కోలుకునేలా అన్ని విధాలా సహాయం అందిస్తాం.



# విద్యాశాఖ మంత్రిగా దేశాన్ని అక్షరాస్యత వైపు నడిపించిన అబుల్ కలాం - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**యుజిసి, ఐఐటి విద్యాసంస్థలను నెలకొల్పి అభివృద్ధికి బాటలు వేసిన అబుల్ కలాం ఆజాద్ - డిసిసి మైనారిటీ సెల్ చైర్మన్ యం.డి. తాజుద్దీన్**

**మక్కాలో జన్మించి స్వాతంత్ర సమరయోధులుగా చరిత్రలో నిలిచిన అబుల్ కలాం. - మాజీ యం. పి.టి.సి పాషా**

**రెండు సార్లు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా అబుల్ కలాం పార్టీకి చేసిన సేవలు మరువలేనివి - నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ అహ్మద్ అలీ**






**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 22(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ కేంద్ర విద్యా శాఖ మంత్రి స్వర్గీయ మౌలానా అబుల్ కలాం వర్ధంతి సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయం తో పాటు నగరంలోని బొమ్మకల్ బైపాస్ అబుల్ కలాం విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి అబుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నగరంలోని బొమ్మకల్ బైపాస్ ఫ్లైఓవర్ వద్ద నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ, మాజీ యంపిటిసి పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్. ఏ.మోసిన్, సొసైటీ మెంబర్ సర్వర్ ఖాన్, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్. కె. సిరాజ్ హుస్సేన్, యం.డి.ఇమ్రాన్ హాజరై అబుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,యం.డి.తాజుద్దీన్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం గారు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనడంతో పాటు స్వాతంత్ర అనంతరం ఏర్పాటైన ప్రభుత్వంలో రెండు పర్యాయాలు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి నాడు కేవలం 10% ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించి ఈ దేశంలో యు.జి.సి, ఐఐటి ఎయిమ్స్ లాంటి ఎన్నో విద్యాసంస్థలను స్థాపించి దేశాన్ని విద్యారంగం వైపు నడిపించి ఒక దిక్సూచిలా పనిచేసిన ఆ మేధావి. పవిత్రమైన మక్కాలో జన్మించిన అబుల్ కలాం గారు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ వారి చేత 10 సంవత్సరాలు కాలాపాణీలో జైలు జీవితం గడిపి ఈదేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం 1995 లో వారి మరణానంతరం భారత రత్న బిరుదుతో సత్కరించడం జరిగింది. రెండు సార్లు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా పని చేసిన అబుల్ కలాం చూపిన బాటలో నడవడానికి మేమంతా కలిసికట్టుగా నడుస్తూ వారు చేసిన అభివృద్ధిని ఈ దేశానికి చేసిన సేవలను భావితరాల వారికి తెలియజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఖమ్రోద్దీన్, అక్రమ్, నిహాల్ అహ్మద్, లయిక్, సలీమొద్దీన్, ఇక్రమ్, ఖాజా ఖాన్, ఆరీఫ్ ఖాన్, బషీర్, అబ్దుల్ భారీ, సలీం, అబ్దుల్ కరీం, అజ్మత్, జమీల్, శ్రీరాముల రమేష్, శివ ప్రసాద్, జీడి.రమేష్, అజీమ్, వంగల విద్యాసాగర్, కుంభాల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మంత్రి క్యాంప్ కార్యాలయంలో కల్లూరు కాంగ్రెస్ నాయకుల భేటీ



**వార్డు సమస్యలు పరిష్కారానికి హామీ కృషి చేసిన నాయకులకు అభినందనలు**

**అభివృద్ధి పనుల్లో వెనకడుగు లేదు మంత్రి పొంగులేటి అభయము**



**కల్లూరు, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం మంత్రి క్యాంప్ కార్యాలయంలో కల్లూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దబోయిన శ్రీనివాసరావు నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పలు వార్డుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు.ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర పోషించిన వార్డు ఇన్‌చార్జిలుగా పనిచేసిన సీనియర్ నాయకులను శాలువాతో మంత్రి అభినందించారు. ముఖ్యంగా పెద్దబోయిన శ్రీనివాసరావు చేసిన కృషిని ప్రశంసిస్తూ, పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన నాయకత్వాన్ని కొనియాడారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడి సేవలను గుర్తిస్తాం అని మంత్రి అన్నారని తెలిపారు. ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మన బాధ్యత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారనీ తెలిపారు.ఈ సందర్భంగా కల్లూరు పట్టణంలోని తాగునీరు, కాలువలు, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు తదితర అంశాలను నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి సమస్యను విడివిడిగా పరిశీలించి తగిన శాఖాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.అభివృద్ధి పనులు చేయడంలో ఎలాంటి వెనుకడుగు ఉండదు. ప్రజలకు సేవ చేయడం మా లక్ష్యం. వార్డులో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కార దిశగా కృషి చేస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమిచ్చారని అన్నారు. పార్టీ నాయకులు ప్రజలతో నిరంతరం మమేకమై సమస్యలను వెంటనే తెలియజేయాలని సూచించారు. సీనియర్ నాయకులు కూడా తమవంతు సహకారం అందిస్తామని, ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా పార్టీకి అండగా ఉంటామని తెలిపారు. మంత్రి సానుకూల స్పందనతో నాయకుల్లో ఉత్సాహం నెలకొంది.ఈ భేటీతో కల్లూరు కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాటేపల్లి కిరణ్ కుమార్, శివాలయం మాజీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్ పలువురు పాల్గొన్నారు.

# మున్నేరు స్విమ్మర్స్‌లకు సదుపాయాలు కల్పించండి

**- ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి**

**- ఏదులాపురం నూతన చైర్మన్, వైస్ చైర్మన్, మూడో వార్డు కౌన్సిలర్ లకు మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఘన సన్మానం**



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర మున్నేరులో ప్రతిరోజు సుమారు రెండు వందల మంది స్విమ్మర్లు ఈత కొడుతుంటామని, వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో వస్తారని దాదాపు నాలుగు వందల మంది పైగా వచ్చే అవకాశం ఉందని మున్నేరు స్విమ్మర్స్ లకు కావాల్సిన సదుపాయాలను కల్పించాలని ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి కోరారు. ఆదివారం ఉదయం సాయి గణేష్ నగర్ లోని ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ క్యాంప్ ఆఫీస్ లో నూతనంగా ఎన్నికైన ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి సుమన్ లను ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి, బొకేలు అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ... తాము ప్రతిరోజు స్విమ్మింగ్ చేసే గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ప్రాంతం ఏదులాపురం మున్సిపల్ పరిధిలో ఉన్నందువల్ల గౌరవ సూచకంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లను కలిసి సన్మానించామని, అదేవిధంగా మూడో వార్డు నుండి మా అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ కొమరగిరి సుమన్ భార్య సత్యావతి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించిన సందర్భంగా వారిని కూడా సన్మానించామని పేర్కొన్నారు. ప్రతిరోజు దాదాపు రెండు వందల మంది స్విమ్మర్లు గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర మున్నేరులో ఈత కొడుతుంటామని, వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో వస్తారని దాదాపు నాలుగు వందల మంది పైగా ఉంటారని, మున్నేరుకు నిర్మిస్తున్న కరకట్టకు రెండు వైపులా మెట్లు నిర్మించాలని ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్మన్ ను కోరారు. ఈత నేర్చుకోవడానికి బాలికలు, మహిళలు కూడా వేసవిలో వస్తారని వారి సౌకర్యార్థం రెండు స్నానపు గదులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, అధ్యక్షుడు కోదాటి గిరి, ప్రధాన కార్యదర్శి మందపల్లి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం, గౌరవ సలహాదారులు కనకం జనార్ధన్ రావు, జాయింట్ సెక్రటరీ లు షేక్ జానీమియా, బోయిన విశ్వనాథం, ఎక్జిక్యూటివ్ మెంబర్ లు కొమరగిరి సుమన్, ఏ.యన్.ఆర్, దోనే నాగేందర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, నల్లు వెంకట్ రెడ్డి, కొలికపాక నాగేశ్వరరావు, మద్ది నాగేశ్వరరావు, పరమేష్, మోరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# "చర్చకు రమ్మంటే.. కారుతో గుద్దేస్తారా?

**● "263 ఎకరాల భూదాహం.. నాడు నయీంతో కబ్జాలు, నేడు డిగ్రీ కాలేజీపై కన్ను ● "నిలదీస్తే దాడులు.. ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులు.. ఇదా ఇందిరమ్మ రాజ్యం? ● "నాడు దొంగ సారా.. నేడు భూకబ్జాలు ● షబ్బీర్ అలీ చీకటి చరిత్రను ఎండగట్టిన బీజేపీ" ● కామారెడ్డిలో ఎమ్మెల్యేపై కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండించిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ● డిగ్రీ కాలేజీ భూములను కాపాడేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమన్న కాటిపల్లి రమణారెడ్డికి బీజేపీ అండ**

**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే అది కబ్జాకోరులకు, మాఫియా ముఠాలకు రెడ్ కార్పెట్ వేసినట్లేనని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ గూండాలు సృష్టించిన బీభత్సాన్ని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ భూదాహాన్ని ఆయన ఆధారాలతో సహా ఎండగట్టారు. బీజేపీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రెస్ మీట్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక.. అడుగడుగునా ఆయనను అడ్డుకోవాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పతనం ప్రారంభమైనట్లే" అని హెచ్చరించారు. **చర్చకు రమ్మంటే.. కారుతో గుద్దేస్తారా?** కామారెడ్డిలోని 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భూములు, సరస్వతీ శిశుమందిర్, అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ఆస్తులపై కాంగ్రెస్ రాబందుల కన్ను పడిందని వారు ఆరోపించారు. "ఆ భూముల్లో అక్రమాలు జరుగుతున్నాయని బురదజల్లిన కాంగ్రెస్ నేతలకు మా బీజేపీ ఎమ్మెల్యే సింహంలా సవాల్ విసిరారు. 'అవినీతి నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తా.. దమ్ముంటే శిశుమందిర్ వద్దకు డాక్యుమెంట్లతో చర్చకు రండి' అని రమణారెడ్డి పిలుపునిస్తే.. కాంగ్రెస్ నేతలకు వణుకు పుట్టింది. చర్చకు రాకుండా, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి అనే కాంగ్రెస్ గుండాను పంపి.. నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి కారుతో వేగంగా గుద్ది చంపే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన మా బీజేపీ కార్యకర్తలు ఆ కారును అడ్డుకుని, ఎమ్మెల్యే ప్రాణాలు కాపాడి కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టారు. ఇది ప్రజాస్వామ్యమా? లేక గూండా రాజ్యమా?" అని కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. **అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.** తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందని బీజేపీ మండిపడింది. రమణారెడ్డిని, అలాగే ఆయనకు అండగా వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. "ఇది కేవలం ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది. మా ఎమ్మెల్యేను ముట్టుకుంటే రేపటి నుంచి గ్రామాల్లోకి కాంగ్రెస్ నేతలను ఎలా తిరగనిస్తామో చూస్తాం. మాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని రమణారెడ్డి చేసిన శంఖారావానికి రాష్ట్ర బీజేపీ



మొత్తం అండగా ఉంటుంది" అని స్పష్టం చేశారు. **దొంగ కట్టెలు, దొంగ సారా వ్యాపారమే ఆయన పునాది.** అసలు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని వారు ఈ సందర్భంగా వివరించారు. "దొంగ కట్టెలు, దొంగ సారా అమ్ముకుంటూ బతికిన వ్యక్తి షబ్బీర్ అలీ. ఇప్పటికీ ఆయనపై ఫారెస్ట్ ఆఫీసులో కేసులు ఉన్నాయి. తనను పైకి తెచ్చిన బట్టు పోచయ్య లాంటి పెద్ద మనుషులను మోసం చేసిన చరిత్ర ఆయనది. మున్సిపల్ పర్మిషన్ లేకుండా 5 అంతస్తుల భవనం కట్టిన ఈ పెద్దమనిషి.. ఇప్పుడు నీతులు చెబుతున్నారా?" అని ఎద్దేవా చేశారు. **నయీం గ్యాంగ్‌తో కబ్జాలు.. మున్సిపల్ పదవుల అమ్మకాలు.** "గతంలో కేఆర్ రాజారెడ్డి గారి 100 ఎకరాల భూమిని గ్యాంగ్‌స్టర్ నయీంను అడ్డుపెట్టుకుని లాక్కున్నారు. మురళీధర్ రెడ్డి, కాశారాం లాంటి అమాయకుల భూములను గుంజుకున్నారు. ఆర్డీవోలను బెదిరించి 1500 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. నిన్నటి దాకా రైతుల ఉసురుపోసుకునేలా మాస్టర్ ప్లాన్ స్కామ్ చేశారు. చంద్రశేఖర్ రెడ్డి దగ్గర కోటి రూపాయలు, కైలాష్ శ్రీనివాస్ దగ్గర 18 లక్షలు.. ఇలా మున్సిపల్ చైర్మన్ పదవులను అంగట్లో అమ్ముకున్న దళారి షబ్బీర్ అలీకి.. నిజాయితీగా ప్రజా సేవ చేస్తున్న కాటిపల్లి వెంకటరమణారెడ్డిని విమర్శించే స్థాయి లేదు," అని వారు ఉద్ఘాటించారు. **ప్రజల ఆస్తులకు బీజేపీయే శ్రీరామరక్ష.** కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ అరాచకాలపై రేగిన ఈ మహా సంగ్రామం రేపు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుందని వారు హెచ్చరించారు.

ప్రజా ఆస్తులను, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక వైపు ఎమ్మెల్యే రమణారెడ్డి, మరోవైపు భారతీయ జనతా పార్టీ అహర్నిశలు పోరాడుతుందని.. కాంగ్రెస్ కబ్జాకోరుల పతనం కామారెడ్డి గడ్డ మీదే ప్రారంభమైందని వారు సంచలన ప్రకటన చేశారు. రాష్ట్ర నాయకులు వక్కలంక సుబ్రమణ్యం, సన్నీ ఉదయ ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు అల్లిక అంజయ్య, రవి రాథోడ్, రవి గౌడ్, తాజ్మనోథ్ భద్రం, శాసనాల సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పోలీస్ క్రీడల్లో సత్తాచాటిన వరంగల్ కమిషనరేట్




**హన్మకొండ,ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సైబరాబాద్ వేదిక నాల్గవ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు వివిధ క్రీడల్లో అద్భుతమైన ఆట తీరు ప్రదర్శించి ఈ క్రీడల్లో తమ సత్తాను చాటారు. ఆరు రోజుల పాటు జరిగిన ఈ క్రీడలు శనివారం రాత్రి ముగిసాయి. ఈ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు మొత్తం 86 పతకాలను సాధించి పటకాల పట్టీకలో మూడవ స్థానంలో నిలిచారు. సాధించిన పతకాల్లో 12 స్వర్ణాలు, 25 రజితాలు,49 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు ప్రధానంగా అర్చరీ క్రీడలో అత్యధికంగా ఐదు బంగారు పతకాలతో సహా మొత్తం 13 పతకాలను సాధించి అర్చరీ క్రీడలో తిరుగులేని ప్రదర్శన కనబరిచారు. ఇతర క్రీడల విషయంలో ఇదే రీతిలో వరంగల్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శన చేసారు. జూడో క్రీడలో వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు నాలుగు రజితా పతకాలను సాధించి జూడో చాంఫియన్ షిప్ రన్నరప్‌గా ముఖ్య అతిథుల చేతుల మీదుగా ట్రోఫిని అందుకున్నారు. ఇదే రీతిలో బాక్సింగ్, ఆర్మ్స్ రెజ్లింగ్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్స్, బ్యాట్మెంటెన్, టగ్ ఆఫ్ వార్‌లో,సైకిలింగ్, స్విమ్మింగ్, హాకీ విభాగాల్లో గతంలో కన్నా మెరుగైన ఆట తీరు చూపించారు. ప్రధానంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సైతం కాంస్య పతకాన్ని సాధించడం విశేషం. అలాగే పోలీస్ చరిత్రలో ఎన్నడూ ఫుట్‌బాల్ క్రీడలో పతకం సాధించని వరంగల్ కమిషనరేట్ ఈ క్రీడల్లో కాంస్య పతకాన్ని సాధించి క్రీడాకారుల్లో జోష్‌ను నింపారు. ముఖ్యంగా ఈ క్రీడల్లో అత్యధికంగా పతకాలను సాధించడానికి వరంగల్ పోలీస్ కమిషనర్ క్రీడాకారులను అందించిన ప్రోత్సహమే ప్రధాన కారణంగా క్రీడాకారులు తమ అభిప్రాయాన్ని వ్యక్తుం చేసారు.

## మనం ఏం కోరుకుంటామో అదే భవిష్యత్తు కావాలి

**- బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారత రాణి**

**- సానుకూల దృక్పథంతో ఆలోచించడం అలవాటు చేసుకోవాలి**

**- అపజయాలు ఎప్పుడూ భవిష్యత్తుకు కొలమానం కాదు, మరోసారి ప్రయత్నమే విజయం**



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విద్యార్థి దశ నుంచి సానుకూల దృక్పథంతో ఆలోచించడం అలవాటు చేసుకోవాలని తద్వారా జీవితంలో అన్ని సానుకూలంగా మారతాయని, మనం ఏం కోరుకుంటామో అదే మన భవిష్యత్తు కావాలని బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి అన్నారు. 'యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సేవా సంస్థ' ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎస్పి క్యాంపు నందుగల ఎస్సీ కులాల అభివృద్ధిశాఖ ద్వారా నడపబడుతున్న బాలుర వసతి గృహం నందు 'ఒత్తిడి, నిర్వహణ, సంతోషకరమైన బాల్యం' అనే అంశంపై ఆదివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ.. ఎవరి జీవితము పూలపాన్పు కాదని, కష్టతరమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ప్రయత్నం చేస్తేనే విజయం యొక్క రుచిని ఆస్వాదిస్తారని అన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సత్ప్రవర్తన, సజ్జన సాంగత్యం, సానుకూల దృక్పథంతో ఆలోచించడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. చిన్న చిన్న విషయాలకే కృంగిపోవడం, ఒత్తిడికి లోనవడం, ఒంటరిని అనే భావనను వదిలివేయాలని, చదువుపై శ్రద్ధ, ఆసక్తి , సాధన అనేది భవిష్యత్తును నిర్ణయిస్తాయని తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు సబ్జెక్టుపై పట్టు సాధించాలని, చిన్న చిన్న విభాగాలుగా అంశాలను విభజించి చిత్రాల రూపంలో గుర్తుంచుకొని ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 10 అయినట్టుగా ఫోన్ చేసి సహాయం పొందాలని కోరారు. బాలలకు సహాయకారిగా ఉండడానికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పిఎస్-ఎస్ హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ.. అపజయాలు ఎప్పుడూ మన భవిష్యత్తుకు కొలమానం కాదని కృంగిపోకుండా మరోసారి ప్రయత్నం లోపం లేకుండా శ్రద్ధ పెడితే విజయం చేతికందుతుంది అని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు ఎక్కువగా ఆందోళనకు గురవుతున్నారని ఇది చాలా సాధారణ విషయమని దానిని అధిగమించాలంటే మనల్ని మనం తెలుసుకోవడం ఏకైక మార్గమని తెలిపారు. భావోద్వేగాలను అణిచివేయకుండా, నమ్మకమైన వ్యక్తులతో చర్చించడం ద్వారా, మనసుకు నచ్చిన పని ఏదైనా ఆటలు ఆడడం, డ్రాయింగ్, బుక్ రీడింగ్, ధ్యానం వంటివి అలవాటు చేసుకోవడం ద్వారా ఆందోళన తగ్గించుకోవచ్చని తెలిపారు. తమ సంస్థ ద్వారా నిరంతరం బాలలకు మానసిక ఒత్తిడిని అధిగమించడానికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కె శ్రీనివాస్, వార్డెన్లు రుక్మారావు, రమేష్, స్టాలిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాడ్వాయిలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇసుక లారీ ఢీకొని యువకుడు దుర్మరణం

**● ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయిన రామన్నగూడెం యువకుడు గగ్గుల నవీన్**



**తాడ్వాయి,ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**తాడ్వాయి మండల కేంద్రం సమీపంలోని జాతీయ రహదారిపై పెద్ద మోరి మూలమలుపు వద్ద శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంగా దూసుకువచ్చిన ఇసుక లారీ, ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో రామన్నగూడెం గ్రామానికి చెందిన గగ్గుల నవీన్ అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, వేగ నియంత్రణ కోల్పోయిన లారీ ప్రమాదకరంగా మలుపు వద్దకు వచ్చి ఎదురుగా వస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న దెబ్బకు నవీన్ రోడ్డుపైకి ఎగిరిపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు వెంటనే సహాయానికి పరుగులు తీసి అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చినప్పటికీ, అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు.సమాచారం అందుకున్న తాడ్వాయి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా పోలీసులు భావిస్తున్నారు.ఈ ప్రమాదంతో రామన్నగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నవీన్ అకాల మరణం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. యువకుడి మృతితో కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని గ్రామ పెద్దలు వాపోయారు.ప్రమాదాలు తరచుగా జరుగుతున్న పెద్ద మోరి మూలమలుపు వద్ద వేగ నియంత్రణ బోర్డులు, హెచ్చరిక సూచికలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## 'కెవిఎం' పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**- మిత్రులు ఆత్మీయతతో ఆలింగనం**

**- ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** స్థానిక ఖమ్మం పట్టణంలో ఉన్న కేవీఎం పాఠశాల శ్రీమతి కత్తుల వీరమ్మ స్మారక బాలికోన్నత పాఠశాలలో 1987 నుండి 1997 వరకు ఒకటవ తరగతి నుంచి పదో తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు దాదాపు మూడు దశాబ్దాల అనంతరం ఆత్మీయ సమ్మేళనంగా ఆదివారం కలుసుకున్నారు. ఈ స్నేహసమ్మేళనం గొల్లగూడెంలో గల చేరుకూరి మామిడి తోటలో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది.ఎన్నో ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న సహపాఠులు పరస్పరం ఆలింగనం చేసుకుని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగాలకు లోనయ్యారు. పాఠశాల రోజులలో జరిగిన చిన్న చిన్న సంఘటనలను స్మరించుకుంటూ నవ్వులు పూయించారు. కొంతమంది విద్యార్థులు తమ జీవిత ప్రయాణాన్ని, సాధించిన విజయాలను పంచుకోగా, మరికొందరు ఎదుర్కొన్న కష్టాలు, పోరాటాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు జానకి టీచర్, సరళ టీచర్, చిట్టెమ్మ టీచర్, ఫ్లొరెన్స్ టీచర్, శోభ టీచర్ లకు పూర్వ విద్యార్థులు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమ శిష్యులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడం చూసి ఉపాధ్యాయులు ఆనందభాష్పాలు పెట్టుకున్నారు. విద్యార్థుల విజయాల్లో తమ పాత్ర చిన్నదైనా ఉన్నందుకు గర్వంగా ఉందని వారు తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సందేశాలు అందిస్తూ, క్రమశిక్షణ, పట్టుదల, నైతిక విలువలే జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయని సూచించారు. ప్రస్తుత తరాలు కూడా ఈ పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని లక్ష్య సాధనలో ముందుకు సాగాలని కోరారు. సమ్మేళనంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలు నిర్వహించగా, అందరూ కలిసి భోజనం చేసి ఆనందంగా గడిపారు. చివరగా ఇలాంటి ఆత్మీయ సమావేశాలను తరచూ నిర్వహించాలనే నిర్ణయం తీసుకుని, ఒకరికొకరు సహకారంగా ఉండాలని సంకల్పించారు.ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్నేహబంధాలను మరింత బలపరిచే వేదికగా నిలిచింది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సూరేపల్లి యుగంధర్, నల్లపు రమేష్, బి కుమార్, కుక్కల శీను, రవి, టి. విజయ్, బాలరాజు, బేబీ, భద్రకాళి, ధనలక్ష్మి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జయగిరి గ్రామంలో వృద్ధురాలు ఇల్లు మంటల్లో దగ్గం

● పూర్తిగా కాలి బొగ్గయిన సామాగ్రి





**హన్మకొండ,ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం జయగిరి లోని రెండవ వార్డ్ లో నివాసముంటున్న బొజ్జ రాధమ్మ భర్త కీర్తిశేషులు యాదగిరి, రాధమ్మకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు బొజ్జ రాజు, చిన్న కుమారుడు బొజ్జ అనిల్ వృత్తి రీత్యా కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు ఆదివారం జీవనోపాధి కోసం రాధమ్మ కూలి పనులకు వెళ్లి ఇంటికి వచ్చేసరికి పూర్తిగా ఇల్లు మంటల్లో కాలి దగ్గమై ఉన్నది కాలిపోయిన ఇల్లును చూస్తూ రాధమ్మ బోరున ఏడుస్తూ ఆ వార్డులోని ఆ ఇంటి చుట్టుపక్కల వారిని పిలిచి ఎలా జరిగింది అని అడగగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమైందని ఇంటి నుండి భారీ ఎత్తున పొగ మంటలు రావడంతో మేము వెళ్లి అక్కడున్న నీటి ట్యాంక్ లో నుండి నీటిని చల్లుతూ మంటలను ఆర్పామని అప్పటికే ఇంటిలో ఉన్న బట్టలు, మంచాలు, బియ్యం, వంట సామగ్రి, పూర్తిగా కాలి బొగ్గు అయినవని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రెండవ వార్డ్ మెంబర్ దండ బోయిన మానస అనిల్ గ్రామ ఉపసర్పంచ్ భూక్య అరుణ్ కుమార్ మరియు వార్డ్ మెంబర్స్ హుటా హుటిన రాధమ్మ ఇంటికి వెళ్లి చూడగా ఇల్లు మరియు ఇంటిలో ఉన్న సామాగ్రి పూర్తిగా కాలిపోయి ఉన్నాయి, ఈ ఇల్లు కాలిపోయి రాధమ్మ రోడ్డున పడ్డారు దీనికి స్థానికులు అందరూ అయ్యో పాపం అని సానుభూతిని తెలియజేశారు దీనిని గమనించిన జయగిరి గ్రామ ఉపసర్పంచ్ భూక్య అరుణ్ కుమార్ స్పందించి అమ్మ మీరేమో బాధపడకండి మేము మీకు తోడున్నాము అని భరోసా ఇస్తూ వెంటనే మూడు వేల రూపాయలను రాధమ్మ కు ఆర్థిక సహాయంగా అందజేశారు ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ మెంబర్ దండ బోయిన మానస అనిల్, ఐదవ వార్డ్ మెంబర్ రేనుకుంట్ల ఆనంద్, ఆరోవ వార్డ్ నెంబర్ రేనుకుంట్ల సంపూర్ణ కమలాకర్, రెండవ వార్డు లోని స్థానికులు పిట్టల సారయ్య, ఓజా కుమార్ యాదవ్, బొజ్జ రవి, బొజ్జ క్రాంతి కుమార్, పోగుల బాబు, రేణుకుంట్ల సాంబయ్య, స్థానిక ప్రజలు తదితరులు సానుభూతి తెలియజేశారు.

# 'చిన్నారి హత్య' దుండగులను కఠినంగా శిక్షించాలి

**- అగ్రకుల ఆధిపత్య దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి**

**- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో కుల దురహంకారంతో ఎస్సీ వర్గానికి చెందిన చిన్నారి ప్రాణాలు తీసిన అగ్రకుల ఆధిపత్య దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మనోహర్ మాట్లాడుతూ.. బాధితులు దళిత కుటుంబానికి చెందినవారని తెలిసినా, కనీస భద్రతా చర్యలు తీసుకోకుండా, అధికారుల కనుసన్నల్లోనే అగ్రకులానికి చెందిన దుండగులు అత్యంత దారుణంగా తల్లి కూతుళ్లపై దాడిలో చిన్నారి ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, దళితుల ప్రాణాలపట్ల పాలక వర్గాల నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతుందని, కులవివక్ష ఇంకా నేటికీ కొనసాగుతుందనే భయంకర వాస్తవానికి ఇది నిదర్శనమని ఆక్షేపించారు. ఈ ఘటన జరిగి రోజులు గడుస్తున్నా, నేటికీ ఒక్క దోషిని కూడా అరెస్ట్ చేయకపోగా, దాడికి గురైన దళితులపైనే పోలీసులు కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, ఇది రాజ్యాంగ ద్రోహం తప్ప మరొకటి కాదని వారు విమర్శించారు. ఈ ఘటనకు పాల్పడిన దోషులపైన వెంటనే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని, బాధిత కుటుంబానికి 25 లక్షల రూపాయలు పరిహారం వెంటనే చెల్లించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఈ ఘటనపై న్యాయ విచారణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దౌర్జన్యంగా దళితుల ప్రాణాలు తీస్తున్న ఈ వ్యవస్థపై మౌనంగా ఉండకుండా ప్రజాస్వామిక వాదులు, మేధావులు స్పందించాలని, న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే, కెవిపిఎస్ ఆధ్వర్యంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.



# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ: డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు

**కడప ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించు కోవాలని డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారుఅర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 23వ తేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ " అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల



కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం** డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారుప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# తాడ్వాయిలో విషాదకర రోడ్డు ప్రమాదం.. మేడారం వెళ్తూ యువకుడి దుర్మరణం

● వనదేవతల దర్శనానికి బయలుదేరి అనంతలోకాలకు చేరిన ఎంచగూడెం యువకుడు గుజ్జు కమలాకర్



**తాడ్వాయి, ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** వనదేవతల దర్శనానికి మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు బయలుదేరిన యువకుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన ఘటన తాడ్వాయి మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది.MHBD జిల్లా ఎంచగూడెం గ్రామానికి చెందిన గుజ్జు కమలాకర్ బైక్‌పై మేడారానికి బయలుదేరగా, తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామ సమీపంలో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కమలాకర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, మలుపు వద్ద బైక్ అదుపుతప్పడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఢీకొన్న దెబ్బకు కమలాకర్ తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి పోలీసులకు సమాచారం అందించారు. అయితే అప్పటికే అతడు మృతి చెందినట్లు నిర్ధారణ అయ్యింది.సమాచారం అందుకున్న తాడ్వాయి ఎస్సై జగదీశ్వర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలన చేపట్టి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మేడారం వనదేవతల దర్శనానికి భక్తిశ్రద్ధలతో బయలుదేరిన కమలాకర్ అకాల మరణం చెందడం కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులను తీవ్రంగా కలచివేసింది. ఎంచగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. యువకుడి మృతితో తీరని లోటు ఏర్పడిందని గ్రామ పెద్దలు కన్నీటి పర్యంతమయ్యారు.దైవదర్శనానికి వెళ్తూ ప్రాణాలు కోల్పోవడం అత్యంత హృదయ విదారకమని స్థానికులు వాపోతున్నారు. మేడారం మార్గంలో రోడ్డు భద్రత చర్యలు మరింత కట్టుదిట్టంగా చేపట్టాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# తిరుమల పర్యటనలో కేంద్ర మంత్రి చౌహాన్‌తో మంత్రి అచ్చెన్నాయుడు భేటీ

**వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమంపై సమగ్ర చర్చలు**

**మైక్రో ఇరిగేషన్ నిధుల విడుదలపై విజ్ఞప్తి చేసిన మంత్రి అచ్చెన్న**

**సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**



**తిరుమల ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర వ్యవసాయం & రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదివారం ఉదయం తిరుమలను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పలు ముఖ్యాంశాలపై చర్చించారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమ కార్యక్రమాల అమలు, కేంద్ర పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై ఇరు మంత్రులు విస్తృతంగా అభిప్రాయాలు పంచుకున్నారు. రాష్ట్రంలో రైతులకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, నిధులు మరియు వివిధ పథకాల అమలుపై మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ఆదాయవృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సాగు ఖర్చుల తగ్గింపు దిశగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతోందని కొనియాడారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని ఇరు మంత్రులు ఆకాంక్షించారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న మైక్రో ఇరిగేషన్ పథకానికి సంబంధించిన కేంద్ర వాటా నిధుల విడుదల అంశాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. రాష్ట్రంలో ఇప్పటికే అమలు చేసిన పథకాల కింద కేంద్ర వాటాగా మొత్తం ₹695 కోట్లు రావలసి ఉందని తెలిపారు. ఈ నెలలో కేవలం ₹50 కోట్లు మాత్రమే విడుదలయ్యాయని, ఇంకా ₹645 కోట్లు విడుదల చేయాల్సి ఉందని వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన కేంద్ర వాటా నిధులను తక్షణమే విడుదల చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కనీసం మరో ₹400 కోట్లు సెంట్రల్ షేర్ నిధులు విడుదల చేయవలసిందిగా కోరారు. ఈ నిధులను =ఖర్ఫుణవీజ పథకం ద్వారా మంజూరు చేయాలని మంత్రి అచ్చెన్న కోరారు. మైక్రో ఇరిగేషన్ విస్తరణ ద్వారా నీటి వనరుల సమర్థ వినియోగం, సాగు వ్యయాల తగ్గింపు, రైతుల ఆదాయవృద్ధి సాధ్యమవుతాయని మంత్రి పేర్కొన్నారు. ఈ విషయాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు, త్వరితగతిన నిధుల విడుదలకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# నేటి యువతరానికి ఆదర్శనీయులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి


**కడప ఫిబ్రవరి 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంగ్లేయుల పాలనపై మొదటి తిరుగుబాటు బావుటా ఎగురవేసిన తొలితరం స్వాతంత్ర్య వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం అని.. స్టెప్ సీఈవో జోయల్ విజయ్ కుమార్, టూరిజం అధికారి సురేష్ కుమార్ లు సంయుక్తంగా పేర్కొన్నారు.ఆదివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో టూరిజం & స్టెప్ శాఖల ఆధ్వర్యంలో.. స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సభా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్టెప్ సీఈవో జోయల్ విజయ్ కుమార్, టూరిజం అధికారి సురేష్ కుమార్ లు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితంలోని పలు అంశాలను వివరించారు. తన ప్రజల స్వేచ్ఛా జీవనాన్ని కోరుతూ.. బ్రిటిష్ పాలనను అంతమొందించేందుకు తన ప్రాణాలను త్యాగం చేసిన దేశభభక్తుడు, తొలితరం స్వాతంత్ర్య సమరయోధులు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నేటి యువతరానికి ఆదర్శనీయం అన్నారు.నేటి యువతరానికి ఆదర్శ మూర్తి, ప్రాతః స్మరణీయుడు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 24-11-1806లో ఆంధ్ర ప్రదేశ్ లోని కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ మండలం, రూపనగుడి గ్రామంలో జన్మించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 1847 ఫిబ్రవరి 22న బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, వీరమరణం పొందిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన కర్నూలు జిల్లాలోని ఉయ్యాలవాడ గ్రామానికి పాలెగాడు. నరసింహారెడ్డి తనకు రావలసిన భరణాన్ని ఇవ్వకపోవడంతో బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి, అనేక పోరాటాలు చేశాడు. 1846 అక్టోబర్ 6న బ్రిటిష్ సైన్యం ఆయనను పట్టుకుని, 1847 ఫిబ్రవరి 22న ఉరి తీశారు. నరసింహారెడ్డి మరణానంతరం 100 సంవత్సరాలకు అంటే 1947 ఆగష్టు 15 వ తేదీన మన దేశానికి స్వాతంత్ర్యం లభించింది.భారతీయులు స్వతంత్రులు, స్వేచ్ఛాజీవులు, శాంత స్వభావులు, సంస్కారవంతులు, ధైర్యశాలులు త్యాగమూర్తులు.. అయితే బానిసలు కారు, భారతీయులు అన్యాయాలను సహించరు అని చెప్పడానికి ప్రత్యక్ష సాక్ష్యం ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అన్నారు.

# శ్రీలంక స్పిన్నర్ల జోరు.. అర్ధశతకంతో ఇంగ్లండ్‌ను ఆదుకున్న సాల్ట్



పొట్టి ప్రపంచకప్ సూపర్ 8 తొలి పోరులో ఇంగ్లండ్ ఆరంభంలో తడబడినా పోరాడగలిగే స్కోర్ చేసింది. శ్రీలంక స్పిన్నర్లు దునిత్ వెల్లలాగే(3-26), థీక్షణల(2-21)లు అద్భుతంగా కట్టడి చేయడంతో టాపార్డర్, మిడిలార్డర్ తేలిపోయింది. ఓవైపు వికెట్లు పడుతున్నా ఓపెనర్ ఫిల్ సాల్ట్(62) ఒత్తిడిలోనూ అర్ధ శతకంతో మెరిశాడు. ఆఖర్లో విల్ జాక్స్(13), జేమీ ఓవర్టన్(10 నాటౌట్)లు దూకుడుగా ఆడడంతో ఇంగ్లండ్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది.నాకౌట్ దశలో శ్రీలంక స్పిన్నర్లు చెలరేగిపోయారు. పటిష్టమైన ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను కకావికలం చేశారు. దునిత్ వెల్లలాగే(3-26) టాపార్డర్‌ను పడగొట్టి ఆరంభంలోనే దెబ్బ కొట్టాడు. డేంజరస్ జోస్ బట్లర్(7)ను వికెట్ల ముందు అతడు దొరకబుచ్చుకోగా .. కాసేపటికే జాకబ్ బెథెల్(3)ను మహీశ థీక్షణ(2-21) ఔట్ చేయడంతో పవర్ ప్లేలోనే ఇంగ్లండ్ రెండో వికెట్ కోల్పోయింది. ఫామ్‌లో ఉన్న టామ్ బ్యాంటన్(6)ను శనక రనౌట్ చేయగా.. హ్యారీ బ్రూక్(14)ను ఎల్బీగా వెనక్కి పంపిన వెల్లలాగే ఇంగ్లండ్‌ను మరింత కష్టాల్లోకి నెట్టాడు.స్పిన్ వ్యూహాన్ని ఛేదిస్తూఓ వైపు వికెట్లు పడుతున్నా ఓపెనర్ ఫిల్ సాల్ట్() పట్టుదలగా ఆడాడు. లంక స్పిన్ వ్యూహాన్ని ఛేదిస్తూ అర్ధ శతకంతో జట్టును ఆదుకున్నాడు. భారీ స్కోర్ దిశగా సాగుతున్న సాల్ట్‌ను సైతం వెల్లలాగేఔట్ చేసి పరుగుల వేగాన్ని కట్టడి చేశాడు. ఆ తర్వాత ఆల్‌రౌండర్ సామ్ కరన్(11) సైతం విఫలమవ్వగా.. విల్ జాక్స్ (13 ) బాధ్యత తీసుకున్నాడు.మధుశనక ఓవర్లో రెండు ఫోర్లతో స్కోర్ 130 దాటించాడు. కానీ, పెద్ద షాట్‌కు యత్నించి వెల్లలాగే చేతికి చిక్కాడు. ఆ తర్వాతి బంతికే ఆర్చర్ మిడ్ వికెట్‌లో హేమంత డైవింగ్ క్యాచ్‌తో వెనుదిరిగాడు. ఆఖరి ఓవర్లో జేమీ ఓవర్టన్(10 నాటౌట్) సిక్సర్ బాదగా లంకకు ఇంగ్లండ్150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

# పోస్టాఫీసులో కేవలం ఏడాదికి రూ.899తో రూ.15 లక్షల ఇన్సూరెన్స్!



ప్రజలు ఆర్థికంగా సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం అనేక రకాల పథకాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం పోస్టల్ మెయిల్ ద్వారా అనేక రకాల పొదుపు, పెట్టుబడి పథకాలను అమలు చేస్తోంది . అయితే ప్రభుత్వం అందించే ఈ ఉత్తేజకరమైన పథకాల గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం గమనార్హం. ఈ పరిస్థితిలో ప్రభుత్వం పోస్టల్ మెయిల్ ద్వారా అందించే అద్భుతమైన ప్రమాద బీమా పథకాన్ని గురించి తెలుసుకుందాం.ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఖ్రాదీ) కొత్త వ్యక్తిగత ప్రమాద బీమా పథకాలను అందిస్తోంది. ఇది చాలా తక్కువ ప్రీమియంతో పెద్ద మొత్తంలో రక్షణను అందిస్తుంది. హెల్త్ ప్లస్, ఎక్స్‌ప్రెస్ హెల్త్ ప్లస్ అనే రెండు విభాగాలలో మొత్తం మూడు పథకాలను అందిస్తున్నారు.హెల్త్ ప్లస్ ఆప్షన్ 1: ఈ పథకం రూ. 5 లక్షల బీమా రక్షణను అందిస్తుంది. ప్రమాదంలో మరణం లేదా పూర్తి వైకల్యం సంభవిస్తే, కుటుంబానికి ఒకేసారి మొత్తం అందిస్తుంది. దీనితో పాటు పిల్లల వివాహ ఖర్చుల కోసం రూ. 50,000 అందిస్తుంది. ఏదైనా ఎముక విరిగిన సందర్భంలో రూ. 25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు. ఈ పథకం కోసం వార్షిక ప్రీమియం రూ. 355 వరకు ఉంటుంది.హెల్త్ ప్లస్ ఆప్షన్ 2: ఈ పథకం రూ. 10 లక్షల బీమాను అందిస్తుంది. ప్రమాదంలో మరణం లేదా పూర్తి వైకల్యం సంభవిస్తే కుటుంబానికి పూర్తి మొత్తం అందిస్తుంది. ఎముక పగుళ్లకు రూ. 25,000, వైద్య ఖర్చుల కోసం రూ. 1 లక్ష వరకు చెల్లిస్తారు. అంతేకాకుండా పాలసీదారుడు కోమాలోకి వెళితే మీరు పెట్టుబడి పెట్టిన మొత్తంలో 1 శాతం వరకు పొందుతారు. దీని ప్రీమియం రూ.565 వరకు ఉంటుంది.హెల్త్ ప్లస్ ఆప్షన్ఎ 3: ఈ పథకం రూ. 15 లక్షల వరకు బీమా కవరేజీని అందిస్తుంది. ప్రమాదంలో మరణం లేదా పూర్తి వైకల్యం సంభవిస్తే కుటుంబానికి ఒకేసారి మొత్తం అందిస్తుంది. అదనంగా పిల్లల వివాహ ఖర్చుల కోసం రూ. 50,000 అందిస్తుంది. అదనంగా ఇది ఎముక పగుళ్లు, వైద్య ఖర్చులు, కోమా, ల ఖర్చులను కూడా కవర్ చేస్తుంది. దీని వార్షిక ప్రీమియం రూ.899.

# ట్వంటీ20 వరల్డ్ కప్: ఆ టాప్ టీమ్స్‌కు నో ఛాన్స్..




భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న టీ20 వరల్డ్ కప్ సూపర్ 8 రౌండ్ కు చేరుకుంది. సూపర్ 8 గ్రూప్ ఏ-లో భారత్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు ఉన్నాయి. అలాగే గ్రూప్-బీలో శ్రీలంక, పాకిస్తాన్, న్యూజీలాండ్, ఇంగ్లాండ్ జట్లు ఉన్నాయి. సూపర్ 8 రౌండ్ లో భాగంగా శనివారం (ఫిబ్రవరి21)న పాకిస్తాన్- న్యూజిలాండ్ జట్ల మధ్య జరగాల్సిన కీలక మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది. ఇక ఆదివారం (ఫిబ్రవరి 22), ఇంగ్లండ్, శ్రీలంక జట్లు అమీ తుమీ తేల్చుకోనుండగా, మరో మ్యాచ్ లో భారత్, దక్షిణాఫ్రికా జట్లు తలపడనున్నాయి. ఇలా సూపర్ 8 స్టేజ్ లో ఉన్న రెండు గ్రూపుల్లో టాప్ 2గా నిలిచిన నాలుగు జట్లకు సెమీస్ బెర్తులు ఖరారవుతాయి. ఈ క్రమంలో సెమీస్ బెర్తులపై ఒక్కొక్కరు ఒక్కో రకంగా విశ్లేషిస్తున్నారు. ఏయే జట్లు నాకౌట్ స్టేజ్ కు చేరుకుంటాయోనని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఏఐ గ్రోక్ కూడా తన అంచనాలను చెప్పేసింది.టీ 20 ప్రపంచకప్ లో సెమీస్ కు ఏయే జట్లు చేరతాయన్న దానిపై గ్రోక్ ను ఎక్స్ లో ఓ యూజర్ ప్రశ్నించాడు. దీనిపై స్పందించిన గ్రోక్.. షాకింగ్ రిజల్ట్స్ ఇచ్చింది. సూపర్ 8లో గ్రూప్ ఏ నుంచి భారత్, వెస్టిండీస్ జట్లు సెమీస్ కు అర్హత సాధిస్తాయని చెప్పిన గ్రోక్.. గ్రూప్ బీ నుంచి పాకిస్తాన్, ఇంగ్లండ్ జట్లు సెమీస్ కు అర్హత సాధిస్తాయట. ఓవరాల్ గా భారత్, విండీస్, పాకిస్తాన్, ఇంగ్లండ్ నాకౌట్ రేసుకు చేరుకుంటాయని గ్రోక్ అంచనా వేసింది. అయితే ఇందులో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ పేరు లేకుండడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. అదే సమయంలో పాకిస్తాన్ పేరు ఉండటంతో క్రికెట్ ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. అయితే పాకిస్తాన్ ఎందుకు సెమీస్ చేరుతుందో ఏఐ గ్రోక్ ఒక విశ్లేషణ కూడా ఇచ్చింది. పాకిస్తాన్ పేస్ అటాక్ బాగుందని, బ్యాటింగ్ ఆర్డర్ డెప్త్ కూడా సూపర్బ్ గా ఉందని గ్రోక్ అంచనా వేసింది. ఈ సందర్భంగా ఆసీస్ పై తాజాగా పాకిస్తాన్ సాధించిన టీ20 సిరీస్ క్లీన్ స్వీప్ ను కూడా ఏఐ గ్రోక్ గుర్తు చేసింది. మరి ఈ అంచనాలు నిజమవుతాయో? లేదో? చూడాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# మీరు ఎస్‌బీఐలో రూ.50 లక్షల హోమ్ లోన్ తీసుకుంటే EMI ఎంత కట్టాలి?




మీరు హోమ్ లోన్ తీసుకోవాలని ప్లాన్ చేస్తుంటే లోన్ తీసుకునే ముందు మీ ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేయడం చాలా ముఖ్యం. రుణం నుండి ఆదాయ నిష్పత్తికి ప్రత్యేక శ్రద్ధ ఉండాలి. మీకు ఇప్పటికే కొనసాగుతున్న రుణం ఉంటే వీలైనంత వరకు దాన్ని చెల్లించి, ఆపై హోమ్ లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడం తెలివైన చర్య.ఈ రోజుల్లో ఉద్యోగం చేసే వారికి ఇల్లు కొనడం అంత సులభం కాదు. చాలా సార్లు, ప్రజలు ఇల్లు కొనడానికి గృహ రుణాలపై ఆధారపడవలసి వస్తుంది. గృహ రుణం పొందడానికి మంచి క్రెడిట్ స్కోరు చాలా ముఖ్యం. మంచి క్రెడిట్ స్కోరు తక్కువ వడ్డీ రేటుకు రుణం పొందడానికి మీకు సహాయపడుతుంది. అయితే సిబిల్ స్కోర్ సరిగ్గా లేకుంటే లోన్ పొందడం కష్టం కావచ్చు.

దేశంలో నీటి అడుగున తొలి రోడ్డు, రైలు సొరంగం..


ఇక 6 గంటల ప్రయాణం నిమిషాల్లోనే.బేసిక్ హోమ్ లోన్ వ్యవస్థాపకుడు అతుల్ మోంగా మీడియాతో మాట్లాడుతూ, కస్టమర్ క్రెడిట్ స్కోరు అతనికి గృహ రుణం వస్తుందా లేదా అనేది నిర్ణయిస్తుందని అన్నారు. అతను రుణం పొందినట్లయితే వడ్డీ రేటు కూడా ఎక్కువగా క్రెడిట్ స్కోర్‌పై ఆధారపడి ఉంటుంది. అతని ప్రకారం, ప్రతి వ్యక్తి గృహ రుణం కోసం దరఖాస్తు చేసుకునే ముందు తన క్రెడిట్ నివేదికను తనిఖీ చేయాలి. నివేదికలో ఏదైనా లోపం లేదా వ్యత్యాసం ఉంటే, దానిని సరిదిద్దడం చాలా ముఖ్యం.దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (రాదీ×), గృహ రుణాలపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తుంది. ఎస్‌బీఐ గృహ రుణ వడ్డీ రేట్లు ప్రస్తుతం 7.25% నుండి 8.45% వరకు ఉన్నాయి. గరిష్ట గృహ రుణానికి వడ్డీ రేటు 7.50% నుండి 8.70% వరకు ఉంటుంది. ఎస్‌బీఐ టాప్-అప్ లోన్ వడ్డీ రేటు 7.75% నుండి 10.50% వరకు ఉంటుంది. అయితే ఆస్తిపై రుణంపై వడ్డీ రేటు 8.95% నుండి 10.50% వరకు ఉంటుంది."హామీ ×అఖు హోమ్ టాప్-అప్ లోన్ పై వడ్డీ రేటు దాదాపు 8.10% ఉంటుంది.రూ.50 లక్షల గృహ రుణంపై జువీ× ఎంత అవుతుంది?మీరు ఎస్‌బీఐ నుండి రూ.50 లక్షల గృహ రుణాన్ని 30 సంవత్సరాల పాటు 7.25% వడ్డీ రేటుతో తీసుకుంటే మీ నెలవారీ జువీ× దాదాపు రూ.34,109 అవుతుంది. ఈ కాలంలో మీరు మొత్తం రూ.72,79,173 వడ్డీని చెల్లిస్తారు. మీరు అదే రుణాన్ని 25 సంవత్సరాలు తీసుకుంటే నెలవారీ జువీ× దాదాపు రూ.36,140 ఉంటుంది. మొత్తం వడ్డీ చెల్లింపు రూ.58,42,103 వరకు ఉంటుంది.బంగారం, వెండికి బ్రేకులు.. హైదరాబాద్‌లో తులం గోల్డ్ ఎంతంటే..అదేవిధంగా మీరు లోన్ కాలపరిమితిని 20 సంవత్సరాలకు ఉంచినట్లయితే నెలవారీ జువీ× దాదాపు రూ.39,519 ఉంటుంది. అలాగే చెల్లించాల్సిన మొత్తం వడ్డీ రూ.44,84,512 అవుతుంది. కాలపరిమితిని తక్కువగా ఉంచడం వల్ల ఈఎంఐ పెరుగుతుంది. కానీ మొత్తం వడ్డీలో పెద్ద ఆదా అవుతుంది.బ్యాంకులు సాధారణంగా కస్టమర్ నెలవారీ జీతంలో 50% వరకు జువీ×ని అనుమతిస్తాయి. అయితే మీకు ఇతర ప్రధాన రుణాలు ఏవీ కూడా ఉండకూడదు. ఈ రోజుల్లో చాలా మంది ఒకేసారి బహుళ రుణాలు తీసుకుంటారు. దీని కారణంగా వారి రుణ-ఆదాయ నిష్పత్తి మరింత దిగజారిపోతుంది. అలాగే కొత్త రుణాలు పొందడం కష్టమవుతుంది.(నోట్: ఎస్బీఐ లోన్ వడ్డీరేట్లలో తేడా ఉండవచ్చు. మీ సిబిల్, మీరు తీసుకునే మొత్తాన్ని బట్టి వడ్డీ రేట్లు, ఈఎంఐలలో మార్పులు ఉండవచ్చని గమనించండి.)

# సఫారీలతో సమరానికి ముందు సూర్య మాస్టర్ ప్లాన్




టీ20 వరల్డ్ కప్ 2026లో అసలైన వేట మొదలైంది. లీగ్ దశలో ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ విజయకేతనం ఎగురవేసిన టీమిండియా, ఇప్పుడు సూపర్-8 రౌండ్‌లో తన సత్తా చాటడానికి సిద్ధమైంది. ఆదివారం నాడు అహ్మదాబాద్ వేదికగా గత ప్రపంచకప్ రన్నరప్ సౌతాఫ్రికాతో భారత్ తన మొదటి సూపర్-8 మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు అందరి దృష్టి, అందరి చర్చా ఒక్కరి గురించే.. ఆయనే యువ ఓపెనర్ అభిషేక్ శర్మ. లీగ్ దశలో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ (సున్నా పరుగులు) అయి నిరాశపరిచిన అభిషేక్ ఫామ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.అభిషేక్ శర్మ వరుసగా విఫలమవుతుండటంతో అభిమానులు, విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం చాలా కూల్‌గా ఉన్నాడు. మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సూర్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "అభిషేక్ ఫామ్ గురించి ఆందోళన పడుతున్న వారిని చూస్తేనే నాకు జాలేస్తోంది. నాకు అభిషేక్ గురించి భయం లేదు, కానీ అతడిని ఎదుర్కోబోయే ప్రత్యర్థి జట్ల గురించి మాత్రం చాలా టెన్షన్ గా ఉంది. గత ఏడాది కాలంగా అభిషేక్ జట్టు కోసం ఎంతో చేశాడు, ఇప్పుడు అతనిపై నమ్మకం ఉంచి ఆ బాకీ తీర్చుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది" అని సూర్య గంభీరంగా సమాధానమిచ్చాడు.ఈ వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు అభిషేక్ శర్మను భారత బ్యాటింగ్ వెన్నెముకగా భావించారు. కానీ టోర్నీ మొదలైనప్పటి నుంచి అతడిని దురదృష్టం వెంటాడుతోంది. మొదటి మ్యాచ్‌లోనే సున్నాకే వెనుదిరగడమే కాకుండా, ఆ తర్వాత తీవ్ర అనారోగ్యం పాలై రెండు రోజుల పాటు ఆసుపత్రిలో కూడా ఉండాల్సి వచ్చింది. కోలుకుని జట్టులోకి వచ్చిన తర్వాత రెండు మ్యాచ్‌ల్లోనూ ఖాతా తెరవలేకపోయాడు. ఈ నెలలో ఆడిన ఎనిమిది టీ20 మ్యాచ్‌ల్లో ఐదు సార్లు సున్నాకే అవుట్ కావడం ఎవరికైనా ఆందోళన కలిగించే విషయమే. కానీ కెప్టెన్ సూర్య మాత్రం అభిషేక్ ఒకే ఒక్క ఇన్నింగ్స్‌తో అన్ని విమర్శలకు చెక్ పెడతాడని నమ్ముతున్నాడు.లీగ్ దశలో పసికూనలపై గెలిచినంత సులభంగా సూపర్-8 ఉండదు. ఇక్కడ సౌతాఫ్రికా వంటి బలమైన జట్లతో తలపడాల్సి ఉంది. ఒకవేళ సౌతాఫ్రికాతో జరిగే కీలక మ్యాచ్‌లో కూడా అభిషేక్ త్వరగా అవుట్ అయితే మాత్రం టీమిండియా చిక్కుల్లో పడటం ఖాయం. మీడియా ముందు కెప్టెన్ ఎంత ధైర్యంగా మాట్లాడినా, తెర వెనుక మాత్రం ఒత్తిడి ఉందనేది వాస్తవం. అభిషేక్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో మళ్ళీ ఫామ్‌లోకి వస్తాడా? లేక సూర్య నమ్మకాన్ని వమ్ము చేస్తాడా? అనేది ఆదివారం తేలిపోనుంది.

# మీ డబ్బును ఒకే బ్యాంక్‌లో పెడుతున్నారా? అయితే ఈ విషయం కచ్చితంగా తెలుసుకోండి!




మీ దగ్గర రూ.5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే దానిని ఒకే బ్యాంకులో ఖీణలు లేదా పొదుపులలో ఉంచే బదులు వివిధ బ్యాంకులలో వ్యాప్తి చేయడం సురక్షితం. ఐ×జ+జ నిబంధనల ప్రకారం.. బ్యాంకు డిఫాల్ట్ అయితే రూ.5 లక్షల వరకు మాత్రమే రక్షించబడుతుంది. చాలా మంది కష్టపడి సంపాదించిన డబ్బును సురక్షితంగా ఉంచుకోవడానికి బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఖీణ) లేదా సేవింగ్స్ ఖాతా సహాయం తీసుకుంటారు. కానీ ఒక బ్యాంకు దివాలా తీసినట్లు ప్రకటించబడినా లేదా దానిపై ఏదైనా పరిమితులు విధించినా, మీ లక్షల రూపాయలు ప్రమాదంలో పడతాయని మీకు తెలుసా? ఇక్కడ ఐ×జ+జ (డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్) నియమాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.ఈ రూ.5 లక్షల సెక్యూరిటీ రూల్ ఏంటి?=డి× అనుబంధ సంస్థ ఐ×జ+జ బ్యాంకులో ప్రతి కస్టమర్ డిపాజిట్‌పై బీమాను అందిస్తుంది. ఈ బీమా పరిమితి ఫిబ్రవరి 2020 నుండి రూ.5 లక్షలకు నిర్ణయించబడింది.మీరు బ్యాంకులో ఖీణ లేదా పొదుపు ఖాతాలో రూ.5 లక్షల కంటే ఎక్కువ ఉంచారా? ఐ×జ+జ నియమాల ప్రకారం, బ్యాంకు దివాలా తీస్తే కేవలం రూ.5 లక్షల వరకు మాత్రమే తిరిగి వస్తుంది. మీ కష్టార్జితాన్ని రక్షించుకోవడానికి, మీ డబ్బును ఒకే బ్యాంకులో కాకుండా పలు బ్యాంకులలో విడగొట్టి పెట్టుబడి పెట్టడం ఉత్తమం. అంటే ఒక బ్యాంకు విఫలమైతే ప్రభుత్వం మీకు గరిష్టంగా రూ.5 లక్షల (అసలు + వడ్డీతో సహా) హామీ ఇస్తుంది. మీరు అదే బ్యాంకులో రూ.5 లక్షల ఖీణ చేసి, వడ్డీతో ఆ మొత్తం రూ.5.20 లక్షలు అయ్యిందని అనుకుందాం. ఈ పరిస్థితిలో బ్యాంకు విఫలమైతే, మీకు రూ.5 లక్షలు మాత్రమే వస్తాయి, పైన పేర్కొన్న రూ.20 వేలు మునిగిపోవచ్చు.ఈ మొత్తాన్ని రెండు వేర్వేరు బ్యాంకులుగా విభజించండి, ఒక్కొక్కటి రూ.2.50 లక్షలు. ఇలా చేయడం ద్వారా, మీరు రెండు బ్యాంకులలో ఒక్కొక్కరికి రూ.5 లక్షల కవర్ పొందుతారు, మీ రూ.10 లక్షల వరకు మొత్తం పూర్తిగా సురక్షితంగా ఉంటుంది.

# నాకు 18 ఏళ్ల వయసులోనే రెండుసార్లు ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా.



స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన కేజీఎఫ్ సినిమాతో ఒక్కసారిగా రవి పేరు మారుమ్రోగింది. కన్నడ హీరో యశ్ హీరోగా నటించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకోవడానికి రవి అందించిన సంగీతం కూడా ఒక కారణం, ముఖ్యంగా ఆయన హీరో ఎలివేషన్స్ లో ఇచ్చిన బీజీఎమ్ సినిమాకే హైలైట్ అని చెప్పాలి. కేజీఎఫ్ 1,2 సినిమాలకు రవి బస్రుర్ సంగీతం అందించారు. ఇక మొన్నామధ్య వచ్చిన సంచలన విజయం సాధించిన ప్రభాస్ సలార్ సినిమాకు కూడా రవి బస్రుర్ నే సంగీతం అందించారు. సలార్ దెబ్బకు రవి కోసం ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. చాలా మంది స్టార్ హీరోలు ఆయనతో మ్యూజిక్ చేయించుకోవడం కోసం వెయిట్ చేస్తున్నారు. తాజాగా విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న కల్ట్ అనే సినిమాకు సంగీతం అందిస్తున్నారు.ఆ దర్శకుడి చేతిలో మోసపోయా.. ఏడుసార్లు అబార్షన్ చేయించాడు.. కన్నీళ్లు పెట్టుకున్న హీరోయిన్తాజాగా ఈ సినిమా టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ లాంచ్ ఈవెంట్ లో రవి బస్రూర్ మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రవి బస్రూర్ మాట్లాడుతూ.. విశ్వక్ సేన్ నేచర్‌కు ఫిదా అయిపోయా అని రవి బస్రూర్ అన్నారు. 25 ఏళ్లుగా వర్క్ చేస్తున్నాను.. రవి బస్రూర్‌ను కాదు 25 ఏళ్ల నా జర్నీని గుర్తించారు.. విశ్వక్ కోసం నేనెప్పుడూ ఉంటాను అని అన్నారు రవి బస్రూర్. అలాగే ఆయన మాట్లాడుతూ.. నాకు 18 ఏళ్ళు ఉన్నపుడు రెండుసార్లు ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించాను అని అన్నారు. రెండోసారి ఓ వ్యక్తి నన్ను సేవ్ చేసాడు.. నాకు కీబోర్డ్ కొనివ్వడంతో పాటు 35 వేలు ఇచ్చాడు.. ఆయన పేరు రవి. అందుకే నా పేరు ముందు రవి బస్రూర్ అని మార్చుకున్నాను అని అన్నారు.ఉదయ్ కిరణ్ భార్య ఇప్పుడు ఎలా ఉందో.? ఏం చేస్తుందో తెలుసా.?దీని గురించి గతంలో ఓ ఇంటర్వ్యూలో కూడా రవి బర్రార్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. సినిమాల పై ఉన్న ఆసక్తితో ఇంట్లో నుంచి వచేశారట. అప్పుడు చేతిలో ఒక్క రూపాయి కూడా లేదట. అప్పటికే మూడు రోజుల నుంచి తిండి తినలేదట.. కేవలం నీళ్లు మాత్రమే తాగేవారట. అయితే ఏ గుడిలో ఏ ఈరోజు ప్రసాదం పెడతారో ఓ లిస్ట్ రాసుకొని ఉంచ్చుకున్నారట. ఓ రోజు ఆలస్యంగా వెళ్లడంతో ఆయనకు ప్రసాదం దొరకలేదట. అప్పుడు ఓ పెద్దాయన నన్ను చూసి ఒక వ్యక్తి దగ్గరకు తీసుకువెళ్లి ఇతను బంగారపు పనులు చేస్తుంటాడు. కానీ సంగీతం అంటే పిచ్చి ఏదైనా పని ఇవ్వు అని చెప్పారు. దానితో అతను నన్ను పనిలో పెట్టుకుంటా అన్నాడు. కానీ నేను వద్దు అని అన్నాను. మరి ఏం కావాలి అని అడిగారు కీబోర్డు కొనుకుంటా ..రూ. 35 వేలు కావాలి అని చెప్పాను. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా డబ్బులు ఇచ్చాడు. పని చేసి డబ్బులు ఇద్దువుగాని అని చెప్పాడు. అసలు పరిచయం కూడా లేని వ్యక్తి నాకు డబ్బులు ఇచ్చి ప్రోత్సహించారు. ఆయన పేరు రవి. అందుకే ఆయన పేరును నా పేరుగా పెట్టుకున్నా. ఆయన పేరు మా ఊరి పేరు కలిసి రవి బస్రుర్ అయ్యింది. నా అసలు పేరు కిరణ్.కానీ రవి బస్రుర్ అని పిలిస్తేనే సంతోషిస్తా అని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు రవి బస్రుర్

## 300పాటలకు డాన్స్ చేశా.. నాకు ఇష్టమైన పాట అదే..!

# రెమ్యునరేషన్ గురించి నాగ దుర్గ?



సినిమా పాటలతో పాటు ఫోక్ సాంగ్స్ కూడా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంటున్నాయి. నిజం చెప్పాలంటే సినిమా సాంగ్స్ కు మించి ఫోక్ సాంగ్స్ పాపులర్ అవుతున్నాయి. ఇప్పటికే కొన్ని సాంగ్స్ కోట్ల కొద్దీ వ్యూస్ సొంతం చేసుకుంటున్నాయి. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు విదేశాల్లోనూ ఈ సాంగ్స్ దుమ్మురేపుతున్నాయి. సోషల్ మీడియాలో షేక్ చేస్తున్న సాంగ్స్ ఎన్నో ఉన్నాయి. అలాగే ఫోక్ సాంగ్స్ ద్వారా చాలా మంది పాపులర్ అయ్యారు. సింగర్స్‌తో పాటు డాన్సర్ కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. వారిలో నాగ దుర్గ ఒకరు. ఈ చిన్నదానికి సినిమా హీరోయిన్స్ కు మంచి క్రేజ్ ఉంది. ఈ అమ్మడి సాంగ్స్ యూట్యూబ్ లో మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుంటూ దూసుకుపోతున్నాయి. డాన్స్ తోనే కాదు చూడచక్కని రూపంతో ఆకట్టుకుంటుంది నాగ దుర్గ. ప్రస్తుతం ఫోక్ సాంగ్స్ తో పాటు పలు ఇంటర్వ్యూల్లోనూ పాల్గొంటుంది ఈ చిన్నది.ఆమె ఇప్పుడు హీరోయినా..! అప్పట్లో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేసింది.. ఇప్పుడు ఎలా ఉందంటేకాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో నాగ దుర్గ ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఒక ఇంటర్వ్యూలో నాగ దుర్గ మాట్లాడుతూ.. పాటల ఎంపిక విషయంలో తాను చాలా ప్రత్యేకంగా ఉంటానని తెలిపింది. ఒక పాట చేయమని వచ్చినప్పుడు, ముందుగా దాని సాహిత్యాన్ని, అర్థాన్ని పూర్తిగా అర్థం చేసుకుంటానని.. సాహిత్యం బాగుండి, తప్పుగా ఉండకూడదని నేను అనుకుంటా అని తెలిపింది నాగ దుర్గ. తనకు అసౌకర్యంగా అనిపించే పదాలు, డబుల్ మీనింగ్ వచ్చే వాక్యాలు ఉంటే, వాటిని మార్చమని అడుగుతానని, లేదంటే అలాంటి పాటలను పూర్తిగా తిరస్కరిస్తానని స్పష్టం చెప్పుకొచ్చింది. కొన్నిసార్లు తాను నో పాటలు చాలా పెద్ద హిట్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయని, అయినా కూడా తాను ఎటువంటి బాధ లేకుండా సంతోషిస్తానని తెలిపింది. అలాగే రెమ్యూనరేషన్ గురించి మాట్లాడుతూ.ఆ తెలుగు హీరోకి మాత్రమే లిప్‌లాక్ ఇస్తా.. నాగ దుర్గ అనగానే ఒక ప్రత్యేకమైన కాస్ట్యూమ్, జ్యువెలరీ, మేకప్ అవసరమవుతాయని, అందువల్ల రెమ్యూనరేషన్ కూడా దానికి తగ్గట్టుగా ఉంటుందని చెప్పుకొచ్చింది. అయితే, పాట తనకు చాలా నచ్చితే, కొత్త ఛానెల్స్ విషయంలో రెమ్యూనరేషన్ తగ్గించుకోవడానికి కూడా సిద్ధంగా ఉంటానని తెలిపింది.. పాటపై తనకున్న మక్కువ దీనికి కారణమని ఆమె పేర్కొంది. పాటల విజయానికి తాను కేవలం ఒక యాడ్ ఆన్ మాత్రమేనని, పాటలోని సాహిత్యం, సంగీతమే అసలైన హీరో అని తెలిపింది. కొరియోగ్రాఫర్, ప్రొడక్షన్ యూనిట్, సెట్ వంటివన్నీ పాట విజయానికి అదనపు కలుపుదలలే అని ఆమె నొక్కిచెప్పారు. తాను దాదాపు 300కు పైగా ఫోక్ పాటలకు డాన్స్ చేశానని, ఇది తన కెరీర్ లో ఒక రికార్డు అని దుర్గ తెలిపింది.అలాగే తాను కెరీర్ ప్రారంభించినప్పుడు 5 మిలియన్ వ్యూస్ రావడమే గొప్పగా ఉండేదని, ఇప్పుడు 50 మిలియన్ వ్యూస్ కూడా చాలా సులువు అయిపోయాయని తెలిపింది. తాను చేసిన "శుక్రవారం మహాలక్ష్మి" అనే పాట తనకు చాలా ఇష్టమైనదని, అది ఇంకా ఎక్కువ మందికి చేరితే బాగుండునని ఆశాభావం వ్యక్తం చేసింది నాగదుర్గ.


# పిల్లల పెంపకంలో నటి స్నేహ దంపతుల 'మైండ్‌ఫుల్'





టాలీవుడ్ సీనియర్ నటి మరియు ఆమె నటుడైన భర్త అనుసరిస్తున్న 'మైండ్‌ఫుల్ పేరెంటింగ్' సూత్రాలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఆ స్టార్ దంపతుల పేరెంటింగ్ సీక్రెట్స్ తెలుసుకుందాం.. ఆమె చిరునవ్వుకు ఫిదా అవ్వని తెలుగు ప్రేక్షకులు లేరు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ఆ హోమ్లీ బ్యూటీ, 2012లో తనతో పాటు నటించిన కోలీవుడ్ నటుడిని ప్రేమించి పెళ్లి చేసుకుంది.వీరికి విహాన్ అనే కుమారుడు, ఆధ్యంత అనే కుమార్తె ఉన్నారు. షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నా, తమ పిల్లల భవిష్యత్తు కోసం వీరు తీసుకునే నిర్ణయాలు సామాన్య తల్లిదండ్రులకు సైతం పాఠాలు నేర్పుతున్నాయి. ఆ స్టార్ కపుల్ మరెవరో కాదు.. స్నేహ-ప్రసన్న వేంకటేశన్. పిల్లలను సెలబ్రిటీలుగా కాకుండా, బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దేందుకు వీరు పాటిస్తున్న ఆ 'మైండ్‌ఫుల్' సూత్రాలు వివరంగా చూద్దాం..ఎంత పెద్ద ప్రాజెక్టులో ఉన్నా సరే, తమ పిల్లల కోసం సమయాన్ని కేటాయించడంలో ఈ దంపతులు అస్సలు తగ్గరు. తల్లిదండ్రుల సంరక్షణలోనే ఉన్నాం అనే భరోసా పిల్లలకు కలగాలని వారు కోరుకుంటారు. కలిసి భోజనం చేయడం, వారితో కలిసి ఆడుకోవడం, కథలు చెప్పడం వంటి చిన్న చిన్న పనులు పిల్లలతో బలమైన బంధాన్ని పెంచుతాయని స్నేహ నమ్ముతుంది. ఉద్యోగ రీత్యా ఎంత దూరం వెళ్లినా, మానసిక సాన్నిహిత్యం ఎప్పుడూ తగ్గకూడదని ఈ జంట చెబుతోంది.చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు అన్నింటిలోనూ టాపర్‌గా ఉండాలని కోరుకుంటారు. కానీ స్నేహ దంపతులు మాత్రం ఇందుకు విరుద్ధం. పిల్లల సామర్థ్యాలకు అనుగుణంగా వారిని ప్రోత్సహించాలని వారు సూచిస్తున్నారు. ఏదైనా పనిలో విజయం సాధించలేకపోతే, దానిని అధిగమించడం ఎలాగో నేర్పాలే తప్ప, తిట్టడం లేదా భయపెట్టడం చేయకూడదు. ఆందోళన, ఒత్తిడిని పిల్లలు సొంతంగా ఎలా హ్యాండిల్ చేయాలో నేర్పడం కూడా మైండ్‌ఫుల్ పేరెంటింగ్‌లో భాగమేనని వారు వివరిస్తున్నారు.తల్లిదండ్రులే తమ బెస్ట్ ఫ్రెండ్స్ అని పిల్లలు ఫీల్ అయినప్పుడే వారు ఏ విషయాన్నైనా నిర్భయంగా చెప్పగలరు. ఆ స్వేచ్ఛను పిల్లలకు కచ్చితంగా ఇవ్వాలని ప్రసన్న కోరుకుంటారు. ఇంట్లో భయం కంటే స్నేహపూర్వక వాతావరణం ఉంటేనే పిల్లలు మానసికంగా దృఢంగా పెరుగుతారు. అదే సమయంలో విలువలు నేర్పించాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రులపైనే ఉందని వారు నొక్కి చెబుతున్నారు. స్టార్ హోదా ఉన్నా, సాదాసీదాగా ఉంటూ పిల్లల ఎదుగుదలలో భాగస్వాములవుతున్న స్నేహ-ప్రసన్న దంపతులు నిజంగా గ్రేట్ కదా!

# పీ చెక్ చేస్తే 220/190 రానా బ్లడ్ ప్రెజర్ చూసి డాక్టర్లే స్టన్



నటుడు, నిర్మాత రానా.. తెలుగునాట మాత్రమే కాదు దేశమంతటా పాపులర్. భాషాభేధం లేకుండా మంచి రోల్స్ వస్తే చాలు.. ఏ భాషలో అయినా నటిస్తాడు దగ్గుబాటివారబ్బాయి. అయితే రానా రియల్ లైఫ్ ఫైటర్. అతనికి ఒకప్పుడు కుడి కన్ను చూపు పూర్తిగా కనిపించదు. తన కుడి కంటికి చూపు లేదని, దాని ద్వారా తాను చూడలేనని ఆయనే ఓ సందర్భంలో తెలిపారు. ఇది చాలామందికి తెలియదని, తనది డోనర్ కన్ను అని వివరించారు. ఎవరో మరణించిన తర్వాత వారి కంటిని తనకు దానం చేశారని రానా చెప్పుకొచ్చాడు. చిన్నతనంలోనే తనకు ౨ాం ప్రసాద్ ఆసుపత్రిలో ఈ ఆపరేషన్ జరిగిందని గుర్తు చేసుకున్నారు.నటుడు రానా దగ్గుబాటి కంటి సమస్య గురించి డా. కాసు ప్రసాద్ రెడ్డి వివరంగా వెల్లడించారు. రానాకు కెరటోకోనస్ అనే అరుదైన కండిషన్ ఉందని, దీనివల్ల కనుగుడ్డులోని నల్లగుడ్డుపై ఉన్న పొర గుండ్రంగా ఉండకుండా శంకువు ఆకారంలోకి (ఏశీఅఱఛిaశ్రీ) మారుతుందని వివరించారు. ఈ కండిషన్ కొన్ని కుటుంబాలలో పుట్టుకతోనే వస్తుందని, తాను రానాకు చికిత్స చేసి దృష్టిని మెరుగుపరిచానని చెప్పారు. రానా ఈ సమస్య గురించి మేము సైతం కార్యక్రమంలో బహిరంగంగా మాట్లాడటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని, అందుకే ఆయన్ను రియల్ టైం హీరో అని ప్రశంసించారు. రానాకు కంటిచూపుకు ఇప్పుడు ఎటువంటి సమస్య లేదని, కాంటాక్ట్ లెన్స్ ధరించడం ద్వారా స్పష్టంగా చూడగలుగుతున్నారని తెలిపారు.రానా దగ్గుబాటి తన జీవితంలో ఎదుర్కొన్న అత్యంత కఠినమైన ఆరోగ్య సవాలును సామ్ జామ్ టాక్ షోలో పంచుకున్నారు. 2018లో జరిగిన ఈ సంఘటన తనను, తన కుటుంబ సభ్యులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన గుర్తుచేసుకున్నారు. ఒక సాధారణ కంటి సర్జరీ కోసం వెళ్లినప్పుడు, అనూహ్యంగా తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న తీరు, దాని పర్యవసానాలు రానా జీవితాన్ని పూర్తిగా మార్చేశాయి. 2018లో ఒక కుటుంబ విహారయాత్ర నుంచి తిరిగి వచ్చిన తర్వాత, రానా ఒక చిన్న కంటి సర్జరీ (లేసిక్) చేయించుకోవడానికి సిద్ధమయ్యారు. సినిమా షూటింగ్ కోసం ప్రత్యేకమైన లెన్స్ ధరించాల్సి రావడం వల్ల ఈ సర్జరీ అవసరమైంది. అయితే, ఆ సర్జరీకి ముందు జరిపిన సాధారణ ఆరోగ్య పరీక్షలలో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. డాక్టర్లు ఆయన రక్తపోటును తనిఖీ చేయగా, అది 220/190గా నమోదైంది. ఇది సాధారణ రక్తపోటు (120/80) కంటే రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువ. అప్పటివరకు పూర్తి ఆరోగ్యంగా, చురుకుగా ఉన్నానని భావించిన రానా, థాయ్‌ల్యాండ్ అడవుల్లో దూకుతూ, చెట్లపై తిరుగుతూ వచ్చిన అనుభవాన్ని చెబుతూ, తన రక్తపోటు ఇంత ఎక్కువగా ఉండటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని వైద్యులు ఆ రోజంతా అనేక పరీక్షలు నిర్వహించినప్పటికీ, రానాకు ఉన్న అసలు సమస్యను గుర్తించలేకపోయారు. ఆయన ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించడం, రక్తపోటు ఇంత అధికంగా ఉండటం అనే ఈ రెండు విరుద్ధమైన విషయాలను డాక్టర్లు అర్థం చేసుకోలేకపోయారు. ఈ పరిస్థితిలో రానా, తన తండ్రితో కలిసి మరింత నిపుణులైన వైద్య సలహా కోసం అమెరికాకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచంలో ఎక్కడ కూడా సమాధానాలు దొరకనప్పుడు, మేయో క్లినిక్‌కి వెళ్తారని, అక్కడ సమస్యకు పరిష్కారం లభిస్తుందని విని, వారు మేయో క్లినిక్‌కు బయలుదేరారు. అమెరికాలోని మేయో క్లినిక్‌లో మూడు రోజుల పాటు విస్తృతమైన పరీక్షలు జరిగాయి. అక్కడ డా. శాంతి స్వరూప్ వేగే అనే డాక్టర్ రానా ఆరోగ్య పరిస్థితిని స్పష్టంగా వివరించారు. రానాకు పుట్టుకతోనే అధిక రక్తపోటు (దీశీతీఅ ఎఎజూవతీవఅంఱజవ) ఉందని, అయితే ఇది ఎప్పుడూ గుర్తించబడలేదని తెలిపారు. ఈ దీర్ఘకాలిక సమస్య వల్ల ఆయన గుండె చుట్టూ కాల్షియం పేరుకుపోయిందని, మూత్రపిండాలు దెబ్బతిన్నాయని వైద్యులు నిర్ధారించారు.ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, సరైన సమయంలో ఈ సమస్యను గుర్తించి చికిత్స చేయకపోతే, ఆరు నెలల నుంచి ఒక సంవత్సరంలోపు స్ట్రోక్ లేదా హెమరేజ్ వచ్చే అవకాశం 70% ఉందని, లేదా మరణించే అవకాశం 30% ఉందని ఆయనకు తెలియజేశారు. ఈ తీవ్రమైన నిజాన్ని విన్న రానా, తన జీవిత దిశను మార్చుకోవాల్సిన అవసరాన్ని గ్రహించారు. అప్పటివరకు తాను అనుభవించిన విలాసవంతమైన జీవనశైలిని తక్షణమే విడిచిపెట్టాలని డాక్టర్లు సూచించారు. మద్యపానం, ధూమపానం పూర్తిగా మానేయాలని, ఉప్పు, మాంసం తినకూడదని, ఆహారాన్ని చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆహార ప్రియుడైన రానాకు ఇది ఎంతో కష్టమైనప్పటికీ, ఒక్క రాత్రిలో తన అలవాట్లను పూర్తిగా మార్చుకున్నారు. త్వరగా నిద్రపోవడం, త్వరగా లేవడం, యోగా చేయడం వంటివి దినచర్యలో భాగం చేసుకున్నారు. తన చుట్టూ ఉన్న కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆందోళన చెందుతున్నప్పటికీ, రానా మాత్రం ధైర్యంగా "నేను బాగానే ఉన్నాను" అంటూ అందరికీ ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో ఆయన ప్రదర్శించిన దృఢ సంకల్పం, జీవితం పట్ల ఆయనకున్న నిబద్ధత అందరికీ ఆదర్శప్రాయం.

# వరుసగా ఫ్లాప్స్.. అయినా తగ్గని క్రేజ్..! ఇప్పుడు స్టార్ హీరో సినిమాలో ఛాన్స్..



సినిమా ఇండస్ట్రీలో రాణించడం అంత ఈజీ కాదు. ఎంతో మంది స్టార్ డమ్ కోసం కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్.. అందాల భామలు చాలా మంది స్టార్ డమ్ కోసం బిగ్ ఆఫర్స్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. చాలా మంది హీరోయిన్స్ వరుస ఫ్లాప్స్ కారణంగా ఇప్పుడు కనిపించకుండా మాయమైన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. వారిలో ఈ స్టార్ హీరోయిన్ ఒకరు. అందానికి ఆధార్ కార్డులా ఉండే ఈ చిన్నది.. అలాగే ఆఫర్స్ కూడా ఫుల్.. కానీ అదృష్టం లేదు.. చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి. అయినా కూడా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌లు అందుకుంటుంది. ఇప్పుడు ఈ అమ్మడికి మరో గోల్డెన్ ఛాన్స్ అందుకుంది.. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? టాలీవుడ్ లో తక్కువ సమయంలో స్టార్ హీరోయిన్ గా మారిన ముద్దుగుమ్మల్లో పూజాహెగ్డే ఒకరు. బుట్టబొమ్మ పూజా హెగ్డే.. పాపం ఈ ముద్దుగుమ్మకు అదృష్టం కలిసి రావడం లేదు. ఏ సినిమా చేసిన అది ఫ్లాప్ అవుతుంది. స్పెషల్ సాంగ్ చేసినా కూడా ఆ సినిమా ఫ్లాప్ అయ్యింది. రీసెంట్ డేస్‌లో ఈ అమ్మడు నటించిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి. ఏ భాషలో నటించినా ఆ సినిమాలు హిట్ అవడం లేదు.. గత కొద్దిరోజులుగా పూజా హెగ్డే నటించిన సినిమాలన్నీ నిరాశపరిచాయి.అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, ప్రభాస్, రామ్ చరణ్, పవన్ కళ్యాణ్ తదితర తెలుగు స్టార్ నటులందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది. అయితే వరుస హిట్లే కాదు.. ఆ తర్వాత వచ్చిన ఫ్లాపులు అమ్మాడి కెరీర్ ను అయోమయంలో పడింది. తెలుగు, తమిళంలో అవకాశాలు తగ్గిపోవడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. కానీ అక్కడ కూడా సక్సెస్ కాలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడికి బంపర్ వచ్చిందని తెలుస్తుంది. ప్రస్తుతం పూజ దళపతి విజయ్ తో జన నయగన్ అనే సినిమాలో నటిస్తుంది. అలాగే సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. రజనీకాంత్ తాజాగా ఆయన 173వ చిత్రంలో నటించడానికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమాకు సిబి చక్రవర్తి దర్శకత్వం వహిస్తున్నారు. హెగ్డే ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. పూజాతో పాటు ప్రియాంక మోహన్ కూడా నటించబోతున్నట్లు టాక్ వినిపిస్తుంది.

# కూతురిని పరిచయం చేసిన బిగ్ బాస్ అర్జున్ అంబటి.



అర్జున్ అంబటి.. బుల్లితెర ఆడియెన్స్ కు ఈ నటుడి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. పలు సూపర్ హిట్ సీరియల్స్ లో నటించిన ఈ యాక్టర్ సినిమాల్లోనూ తళుక్కుమంటున్నాడు. అర్ధనారి, అశ్వమేథం, పరమసోపానం, సుందరి వంటి సినిమాల్లో కీలక పాత్రలు పోషించాడు అర్జున్. ఇక బిగ్ బాస్ సీజన్ 7 కంటెస్టెంట్ గా కూడా పార్టిసిపేట్ చేశాడీ ట్యాలెంటెడ్ యాక్టర్. ప్రస్తుతం పలు టీవీ షోల్లో పార్టిసిపేట్ చేస్తూ బుల్లితెర ఆడియెన్స్ కు బోలెడంత ఎంటర్‌టైన్మెంట్ అందిస్తున్నాడు అర్జున్. సినిమాలు, టీవీ షోస్ సంగతి పక్కన పెడితే.. ఈ నటుడు సురేఖ అనే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఒక కుమార్తె కూడా ఉంది. ఈ చిన్నారికి అర్క అని నామకరణం కూడా చేశారు. అయితే కూతురు పుట్టిందన్న విషయాన్ని చెప్పినప్పటికీ ఇప్పటివరకు తన కుమార్తె ఫేస్ ను ఇప్పటివరకు చూపించలేదు అర్జున్ దంపతులు. తాజాగా అర్జున్ భార్య సురేఖ తన కూతురితో కలిసి దిగిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. దీంతో ప్రస్తుతం ఈ ఫొటోలు కాస్త వైరల్ అవుతున్నాయి.అర్జున్ అంబటి- సురేఖ దంపతులు ఇటీవలే ఏడవ వివాహ వార్షికోత్సవం జరుపుకొన్నారు. ఈ శుభదినం సందర్భంగా తమ కుమార్తెను అభిమానులకు పరిచయం చేశారీ లవ్లీ కపుల్. ఇదే క్రమంలో ఒక ఎమోషనల్ నోట్ కూడా షేర్ చేశారు..'నిర్ణయం తీసుకున్నాం. కష్టసుఖాలలో ఒకరికి ఒకరు తోడుగా నిలిచి ముందుకు నడిచాం.